ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 19 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 205 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## యాదగిరిగుట్టలో భక్తులకు సౌకర్యాలు మెరుగు

### మంత్రి కొండా సురేఖ వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్18 (అక్షరం న్యూస్): యాదగిరిగుట్టలో భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మంత్రి కొండా సురేఖ అన్నారు.



# స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్ భారీ విరాళం

### వందకోట్ల చెక్కును స్వయంగా అందించిన ఆదానీ

### హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను కలిసి అందచేత

హైదరాబాద్,అక్టోబర్18(అక్షరం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. దీనికి మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు



### మూసీ పునరావాస మహిళా సంఘాలకు

# చేయూత

### రూ.3.44కోట్ల నగదు చెక్కులు పంపిణీ

### వారికి అండగా ఉంటామన్న మంత్రి మంత్రి సీతక్క



హైదరాబాద్,అక్టోబర్18 (అక్షరం న్యూస్): మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరివాహక ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఒక ప్రాంతం నుండి మరొక



## యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష

### సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్

### వాయిదా కోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్

### సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు

హైదరాబాద్,అక్టోబర్18(అక్షరం న్యూస్): తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు రాష్ట్ర హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది . గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరీక్షలు వాయిదా వేయాలన్న గ్రూప్ - 1 అభ్యర్థుల రిట్ అప్పీల్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. దీంతో ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్షాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 31,383 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఆంక్షలు అధికారులు విధించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురికన్నా ఎక్కువ మంది




## పలు యూనివర్సిటీలకు వీసీల నియామకం

### ఓయూ విసిగా ఎం కుమార్

### తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు

### ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్





హైదరాబాద్,అక్టోబర్18(అక్షరం న్యూస్): తెలంగాణలో పలు యూనివర్శిటీలకు కొత్త వైస్ చాన్సలర్స్‌లను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మార్చి 21తో విసిల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం అన్ని యూనివర్శిటీలకు ఇన్‌చార్జ్ విసిలుగా ఐఎఎస్‌లు వ్యవహరిస్తున్నారు. బాసర ట్రిపుల్ ఐటి, మహిళా యూనివర్శిటీ మినహా రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన 10 యూనివర్శిటీలకు తెలంగాణ ప్రభుత్వం గతంలో సెర్చ్ కమిటీలను నియమించింది. ఈ కమిటీలు దరఖాస్తులను పరిశీలించి ఒక్కో యూనివర్శిటీకి ముగ్గురి పేర్లను గవర్నర్‌కి సిఫారసు చేస్తాయి. పది విసి పోస్టులకు 312 మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా నియమితులైె విసిల్లో అనుభవం, కులాలను పరిగణనలోకి తీసుకున్నట్లు అర్థం అవుతోంది. ఇందులో పాలమూరు

## సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

### కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం

### ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు



## ఆసక్తికరంగా మారుతున్న వయనాడ్


### ప్రియాంకపై పోటీకి ఖుష్బును దింపే యోచనలో బిజెపి






## పంజాబ్ సరిహద్దుల్లో ఆర్డిఎక్స్ స్వాధీనం

### డ్రోన్ ద్వారా జారవిడిచిన పాకిస్తాన్





# స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్ భారీ విరాళం

కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్‌మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం దీనికోసం వందకోట్లు కేటాయించింది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీ నేతృత్వంలో ఓ ప్రతినిధులు బృందం శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుంది. తెలంగాణలో స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి రూ. 100 కోట్లను విరాళంగా ఇచ్చారు. దానికి సంబంధించిన చెక్కును అదానీ సిఎం రేవంత్ రెడ్డికి స్వయంగా అందజేశారు.



లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్ అడ్మిషన్ ప్రక్రియ పూర్తైంది. టీచింగ్ సైతం నడుస్తోంది. ఈ సందర్భాంగా తెలంగాణ సీఎం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'అదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ శ్రీ గౌతమ్ అదాని గారు మర్యాదపూర్వకంగా కలిశారు. అదానీ ఫౌండేషన్ నుంచి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ.100కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారు.' అని ముఖ్యమంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు.

## మూసీ పునరావాస మహిళా సంఘాలకు చేయూత





ప్రాంతానికి వెళ్ళేటప్పుడు జరిగే బాధను గుర్తుచేస్తూ, ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికి నీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ నీటిని త్రాగదగిన స్థాయికి తీసుకు రావడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బాధిత మహిళలకు రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అందులో రూ. 1.40 లక్షలు సబ్సిడీగా ఉంటాయని, మిగిలిన రూ. 60 వేల రూపాయలు మూడు సంవత్సరాల్లో చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనుకోకుండా వరదలు వచ్చినప్పుడు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉంటామని తెలిపారు. పునరావాసం పొందిన బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, అంగన్వాడీ కేంద్రాలలో ప్రవేశం, అలాగే రెండు పడకల గదుల నిర్మాణం ఉచితంగా అందించామని చెప్పారు. మూసీ రివర్ పరిరక్షణలో జిహెచ్ఎంసి అర్బన్ డెవలప్మెంట్ విభాగం ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాగా కృషి చేశారని మంత్రి సీతక్క ప్రశంసించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ కృషి మేరకు బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చడం ముఖ్య భూమిక పోషించినట్లు పేర్కొన్నారు. ఇక నుండి కూడా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన జిహెచ్ఎంసి పాత్ర కీలకమని మంత్రి సీతక్క ప్రశంసించారు. మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ... మలక్ పేట్ నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు పునరావస కేంద్రాలకు తరలించేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మూసీ నిర్వాసితులకు పిల్లి గుడిసె కాలనీలో 130 కుటుంబాలకు పునరావాసం కల్పించామని తెలిపారు. మూసీ లో చాలా మంది బాధ పడ్డారని ఇప్పుడు ఏ బాధ ఉండదని తెలిపారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ.3.44కోట్లను 172 మంది మహిళలకు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని మలక్ పేట్, కార్వాన్ శాసన సభ్యులు అహ్మద్ బిన్ బలాల, కౌసర్ మొహమందిన్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సేర్ప్ సి ఇ ఓ దివ్య దేవరాజ్, మూసీ జె ఎండీ గౌతమి, శ్రీనివాస్ రెడ్డి, మూసీ ఈ డి, ఎస్.సి కార్పొరేషన్ ఎండి మల్లయ్య భట్టు, తదితరులు పాల్గొన్నారు.

## యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష

గుమికూడరాదని హెచ్చరించారు.ఇదిలాఉంటే.. తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని ప్రధాన న్యాయమూర్తికి తమ న్యాయవాది వివరించారని విద్యార్థులు చెప్పారు. సోమవారం రోజు మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటిస్తూ విచారణను వాయిదా వేశారు. జీవో 55నే అమలు చేయాలని విద్యార్థులంతా కోరినా.. సీఎం పెడచెవిన పెట్టారని గ్రూప్ 1 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టుతో మొట్టికాయలు కొట్టించుకోక ముందే ప్రభుత్వం దిగివచ్చి జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లాడుతున్న సీఎం.. జీవో 29 వల్ల నష్టపోయే విద్యార్థుల గురించి ఎందుకు స్పందించడం లేదని గ్రూప్ 1 అభ్యర్థులు నిలదీస్తున్నారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లో ఇప్పటికే పోలీసులు దాడులు చేస్తున్నారని గ్రూప్ 1 అభ్యర్థులు వాపోయారు. గ్రూప్ 1 చదివే విద్యార్థులపై దాడులు చేస్తూ.. పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు గ్రూప్ 1 మెయిన్స్ రద్దు చేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ 2.0 ఉద్యమాన్ని మళ్లీ చూస్తారంటూ రేవంత్ సర్కార్‌ను విద్యార్థులు హెచ్చరించారు. జీవో 29 గ్రూప్ 1 విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. సీఎం మొండిగా ఎందుకు వెళ్తున్నారో చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ చెప్తుంటే, రేవంత్ రెడ్డేమో ఆ స్ఫూర్తిని తుంగలో తొక్కేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో కేసీఆర్ జీవో 55 తెచ్చారని.. గ్రూప్ 1 లో రిజర్వేషన్లు అమలు అయ్యేలా తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 29 తీసుకొచ్చారని.. దీని వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందనే ఆశాభావం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఆప్ నేత సత్యేంద్ర జైన్‌కు భారీ ఉరట

### రెండేళ్ల తరవాత ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ,అక్టోబర్18:**
ఆప్ సీనియర్ నేత, దిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కు భారీ ఊరట లభించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన రెండేళ్ల తర్వాత బెయిల్ వచ్చింది. శుక్రవారం దిల్లీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 మే 30న సత్యేందర్ జైన్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు.. షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్ల వరకు ముట్టినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు.. ఈ హవాలా కేసును దర్యాప్తు చేశారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో వైద్య కారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తిహాడ్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే.. దిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్ నేతలు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్ వంటి ముఖ్య నేతలు కొన్ని నెలల పాటు జైలులో ఉండగా.. ఇటీవల వారికి ఊరట లభించిన సంగతి తెలిసిందే. దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు గత నెల సుప్రీంకోర్టు (÷ూబూస।ప। అనీబీసబి) బెయిల్ మంజూరు చేయగా.. దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఇదే కేసులో 17 నెలల పాటు జైల్లో ఉన్న దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియాకు కూడా కొద్దినెలల క్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేందర్ జైన్‌కు బెయిల్ రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.




## సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

న్యూఢిల్లీ,అక్టోబర్18: సుప్రీంకోర్టు చరితలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే అంటే సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన లబ సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## ఆసక్తికరంగా మారుతున్న వయనాడ్

తిరువనంతపురం,అక్టోబర్18: కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పై నటి ఖుష్బూ ను పోటీకి దించాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. కేరళలోని వాయనాడ్‌తోపాటు, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి కూడా పోటీచేసి రెండ చోట్ల విజయం సాధించారు. దాంతో వాయనాడ్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. దాంతో వాయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ నుంచి ప్రియాంకాగాంధీని బరిలో దించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రియాంకాగాంధీపై నటి కుష్బూ సుందర్‌ను బరిలో దించాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై కుష్బూ సుందర్ స్పందించారు. ఎన్నికల వేళ ఇలాంటి పుకార్లు వస్తూనే ఉంటాయన్నారు. ఇది కూడా పుకారే అని చెప్పారు. అయితే ఒకవేళ పార్టీ ఆదేశిస్తే తాను ప్రియాంకాగాంధీపై పోటీ చేయడానికి సిద్ధమేనని తెలిపారు.


కాగా వాయనాడ్ ఉప ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగనుంది. ఎందుకంటే అక్కడి నుంచి కమ్యూనిస్టు పార్టీ కూడా బలమైన అభ్యర్థిని బరిలో దించింది. తమ అభ్యర్థి సత్యన్ మొఖేరీ బరిలో దిగుతారని ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. కాగా వాయనాడ్ లోక్‌సభ స్థానానికి నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది. నవంబర్ 23న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్లతోపాటే ఓట్లను లెక్కించి ఫలితాన్ని వెల్లడించనున్నారు.

## పలు యూనివర్సిటీలకు వీసీల నియామకం

యూనివర్శిటీ విసిగా జి.ఎస్. శ్రీనివాస్, కాకతీయ యూనివర్శిటీ విసిగా ప్రతాప్ రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ విసిగా ఎం. కుమార్, శాతవాహన వర్శిటీ విసిగా ఉమేష్ కుమార్

తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు, మహాత్మాగాంధీ వర్శిటీ విసిగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్శిటీ విసిగా యాదగిరి రావు, జయశంకర్ వర్శిటీ విసిగా జానయ్య,శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ హార్టికల్చర్ వర్శిటీ విసిగా రాజిరెడ్డిలు నియమితులయ్యారు. ప్రభుత్వ సూచనలతో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. తెలంగాణలో చాలా కాలంగా వీసీల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. దాదాపు ఏడాదిన్నర కాలంగా వీసీలు లేకుండా పోయారు. అంతేకాదు ఇన్‌చార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్‌లను నియమించినప్పటికీ వర్సిటీలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. వీసీలు లేక అనేక యూనివర్సిటీల్లో పాలన గాడి తప్పినట్లైంది. పలు వర్సిటీల్లో అక్రమాలు జరిగాయని కూడా ఆరోపణలు వచ్చాయి. సరైన వసతులు లేక అనేకసార్లు విద్యార్థులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందే. తమ సమస్యలు పరిష్కరించాలని కొత్త వీసీలను నియమించాలని విద్యార్థులు పట్టుబట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వసతి గృహాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. హాస్టల్స్‌లో సరైన భోజన సదుపాయం లేక, నాణ్యమైన ఆహారం లేక విద్యార్థులు అవస్థలు పడ్డ సందర్భాలు ఎన్నో. అంతేకాకుండా హాస్టల్స్‌లో విషపు పురుగులు తిరుగుతుండటంతో విద్యార్థులు మరింత భయాందోళనకు గురైన పరిస్థితులు ఉన్నాయి.అలాగే వీసీ పోస్టుల కోసం అనేక మంది ప్రొఫెసర్లు పైరవీలు చేసినట్లు సమాచారం. చివరకు ఎట్టకేలకు వీసీల నియామకంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త వీసీల ఆధ్వర్యంలో యూనివర్సిటీల్లో పరిస్థితి మారుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## యాదగిరిగుట్టలో భక్తులకు సౌకర్యాలు మెరుగు



ఆలయంలో 14చోట్ల మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. 47 చోట్ల టాయిలెట్స్ నిర్మించినట్లు చెప్పారు. విష్ణు పుష్కరిణీ గుండాన్ని ఏర్పాటు చేశామన్నారు. చంటి బిడ్డ తల్లులకు ప్రత్యేక లాంజ్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల సౌకర్యం కల్పించామని చెప్పారు. రూ. 15కోట్లతో దాతల సహాయంతో అన్నదాన సత్రం నిర్మించామని మంత్రి కొండా సురేఖ అన్నారు. 60కిలోల బంగారు తాపడంతో రాజగోపురం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. లడ్డూ నాణ్యతలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. భద్రాద్రి అభివృద్ధి కోసం కొత్త మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని అన్నారు. రూ. 3కోట్లతో జానకి సదనం నిర్మిస్తున్నామని తెలిపారు. దేవాలయానికి సంబంధించిన 24సేవలు ఆన్ లైన్?లో అందిస్తున్నామని ప్రకటించారు. వేములవాడ దేవస్థానానికి చెందిన 850కోడెలను రైతులకు అందించినట్లు మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

టీటీడీఏ(÷ఱఆం) కు ప్రభుత్వం రూ. 70 కోట్లు విడుదల చేసిందని ప్రకటించారు. వెండి పల్లకీలు, బంగారు తాపడం రాజగోపురం నిర్మించాలని నిర్ణయించామన్నారు. రూ.110కోట్లతో బాసర ఆలయ పునర్నిర్మానం చేస్తామన్నారు. అందుకోసం మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధమైందని అన్నారు. ఆదాయం ఆధారంగా ఆలయాల వర్గీకరణ చేస్తామని వివరించారు. వివాదంలో ఉన్న దేవాదాయ, అటవీ శాఖ భూములపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## పంజాబ్ సరిహద్దుల్లో ఆర్డిఎక్స్ స్వాధీనం

చంఢీఘడ్,అక్టోబర్18:పంజాబ్‌లోని ఫజిల్కాలోని సరిహద్దు గ్రామంలో పాకిస్తాన్ నుండి డ్రోన్ ద్వారా జారవిడిచినట్లు అనుమానిస్తున్న కిలో ఆర్‌డిఎక్స్ పేలుడు పదార్థాలను సరిహద్దు భద్రతా దళం గురువారం స్వాధీనం చేసుకుంది. బహదుర్కే పోస్ట్ సమీపంలో దొరికిన సరుకులో ఇన్‌స్ట్రక్షన్ మాన్యువల్‌తో పాటు డిటోనేటర్ కూడా ఉందని బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. పంజాబ్‌లో పంచాయతీ ఎన్నికలకు దారితీసిన వారంలో భారత్‌లోకి మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్న 10 పాకిస్థానీ డ్రోన్‌లు, 16 కిలోల హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకోవడంతో అంతర్జాతీయ సరిహద్దులో డ్రోన్ కార్యకలాపాలు పెరిగాయని బిఎస్ఎఫ్ అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. అక్టోబర్ 15న పంచాయతీ ఎన్నికలు జరిగాయి.

## ఐద్వా బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి.

**హనుమాన్ బస్తీ లో ప్రభాత భేరి కార్యక్రమం నిర్వహించిన ఐద్వా మహిళలు.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 18 అక్టోబర్ /అక్షరం న్యూస్:**
కొత్తగూడెం పట్టణంలో ఐద్వా రాష్ట్ర మహాసభల సందర్భంగా అక్టోబర్ 21 న బహిరంగ సభ కు ప్రదర్శనకు వెలాదిగా తరలిరావాలని ఐద్వా కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ బస్తిలో ప్రభాత భేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ జయప్రదం చేయాలని, తరలిరావాలని నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి సందకురి లక్ష్మి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అనేక రకాల దాడులు, అత్యాచారాలు జరుగుతున్న సమయంలో మహిళల హక్కుల కోసం, రక్షణ కోసం సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టాలని ఈ మహాసభలో చర్చించ బోతున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు అక్టోబర్ 21 న తరలిరావాలని పిలుపునిచ్చారు. 21 తారీఖు మధ్యాహ్నం 2 గంటలకు ప్రదర్శన పాత బస్ డిపో నుండి సూర్యప్యాలెస్ వరకు ఉంటుందనీ, 3 గంటలకు బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథిగా ఐద్వా జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందా కారత్, ఐద్వా జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభ లో అందరూ తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు వాణి, హస్లి, కుమారి, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## మూసి పునరుజ్జీవం కోసం దక్షిణ కొరియా లోని సియోల్ నగరంలో స్టడీ టూర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 18 అక్టోబర్ /అక్షరం న్యూస్ :**
మూసి పునరుజ్జీవం కోసం దక్షిణ కొరియా లోని సియోల్ నగరంలో స్టడీ టూర్ కి శనివారం నాడు బయలుదేరుతున్న ప్రతినిధి బృందానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ సచివాలయంలోనీ ఆయన ఛాంబర్లో కలిసి పర్యటన విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క సియోల్ నగరంలో ఒక నాడు మురికి కుపంగా ఉన్న హాన్ నది ని అభివృద్ధి పరిచిన తీరును అధ్యయనం చేసి..ఆ అనుభవాలు మూసి పునరుజ్జీవం కోసం ఉపయోగపడాలని ఆకాంక్షించిన మంత్రి సీతక్క మూసి పునరుజ్జీవం కోసం దక్షిణ కొరియా లోని సియోల్ నగర పర్యటన విజయవంతం కావాలని మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క, మువ్వా విజయబాబు, తుల్లూరి బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట లో డోలక్ రాజు, చీకట్ల లచ్చయ్య కి సన్మానం



**చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 18 (అక్షరం న్యూస్ )**
గురువారం రోజున ఉదయం ఇల్లంతకుంటలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి.తెలంగాణ రాష్ట్రం వారి నిర్వహణలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానము.ఇల్లంతకుంట వారి ఆధ్వర్యంలో జరిగిన నీ గానమే నా ప్రాణము (44వ వేదిక-అఖండ భజన) కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి తెలంగాణ రాష్ట్ర సలహాదారులు శ్రీశ్రీ రాజు గురుస్వామి చే ఎన్నో అయ్యప్ప పడిపూజలలో కోరుకుంటూ స్వామివారిని కీర్తిస్తూ భక్తులను భక్తి పరవశ్యంలో ఉంచుతూ,ఎంతోమంది ప్రశంసలను పొందుతున్నందుకు ఉత్తమ కళాకారునిగా డోలక్ రాజు ని సన్మానించారు. అలాగే చొప్పదండి పట్టణానికి చెందిన చీకట్ల లచ్చయ్య ని ఉత్తమ గాయకుడిగా ప్రశంసలు పొంది,ఎన్నో భక్తి పాటలు పాడుతూ భక్తులను అలరింపజేస్తున్నందుకు సన్మానించారు . ఇట్టి భక్తి కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు శ్రీశ్రీ రాజు దేశ్ పాండే తో పాటు గురుస్వాములు కూడా పాల్గొన్నారు.

## రామవరంలో గ్యార్వి ఉత్సవం

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 18 అక్టోబర్ /అక్షరం న్యూస్:**
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి రామవరంలో నయీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ ముభారక్ ఉత్సవాల్లో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నయీమ్ ఖురేషి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్యార్వి షరీఫ్ పండుగను ముస్లింలు హిందువులు మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకుంటారని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఐక్యమత్యంగా శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. భారతదేశంలో అన్ని కులాలకు అన్ని మతాలకు చోటు ఉందని అందరం కలిసి ఐకమత్యంగా అన్ని పండుగలను సంతోషాలతో వేడుక జరుపుకుందామని అన్నారు. ఈ భూమి మీద ఎవరు శాశ్వతం కాదని ఎవరి నమ్మకం వారిదని అందరి దేవుళ్ళను గౌరవించాలని ఈ సందర్భంగా అందరికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, కౌన్సిలర్ లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్ మైనారిటీ నాయకులు జానీ భాయ్, కాంగ్రెస్ నాయకులు హరిసింగ్, బొబ్బల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## నవోదయలో 9 వ ,11వ తరగతి లో పరిమిత ఖాళీలకు గడువు తేదీ అక్టోబర్ 30

చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 18( అక్షరం న్యూస్ )
జవహర్ నవోదయ విద్యాలయము కరీంనగర్ జిల్లాలో 9 నో , 11 వ తరగతిలో పరిమిత సీట్ల ఖాళీల కొరకు ప్రవేశ పరీక్ష కొరకు అక్టోబర్ 30 వ తేదీన వరకు ధరఖాస్తు చేసుకోగలరు. ప్రస్తుతం నవోదయ వెబ్ సైట్ మెయింటేనేన్స్ లో ఉన్నందున ఈ క్రింది వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని చొప్పదండి లోని జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ పీ. మంగతాయారు తెలిపారు.
దరఖాస్తు చేసుకోవటానికి వెబ్ సైట్ ల వివరాలు :
9 వ తరగతి కొరకు : https:://cbseitms.nic.in /2024నువసిక్స్
10 వ తరగతి కొరకు : https:://cbseitmsink.in/2024/nvsXI/nvs.xl.11
ఈ విషయం గమనించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2025-2026విద్యా సంవత్సరానికి 9వ 11 వ తరగతి 11వ తరగతి లో ప్రవేశం కొరకు ప్రస్తుతం 8 వ, 10 వ తరగతి విద్యార్థులు ఈయొక్క అవకాశం ని సర్వినియోగం చేసుకోగలరని తెలిపారు.111

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన కందుకూరి ప్రభాకర్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 18:**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు కందుకూరి ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జనగామ జిల్లా పర్యటనకు వచ్చిన బక్కి వెంకటయ్యను జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్సీ,ఎస్టీ కేసులను తక్షణమే పరిష్కరించాలని, దళితుల భూములు ఆక్రమణకు, అన్యాక్రాంతానికి గురికాకుండా చూడాలని అన్నారు. జిల్లా అంబేద్కర్ భవన ఏర్పాటుకు కృషి చేయాలని కందుకూరి ప్రభాకర్ కోరారు.

## ఉప్పలమ్మ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన..నిధి సాఫ్ట్ వేర్, ఫౌండేషన్ చైర్మన్శ్రీరామోజు ఉప్పలాచారి





**ఖమ్మం/ వైరా అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)**
కొణిజర్ల మండలం లక్ష్మీపురం గ్రామంలోపంచాక్షరి వెంకటాచారి,గౌరీ దంపతుల కుమారుడు యతేంద్ర చారి అన్నప్రాసన కార్యక్రమంలో నిధి సాఫ్ట్ వేర్, ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామోజు ఉప్పలాచారి పాల్గొని ఆశీర్వదించారు.. గ్రామంలోని రాము ఉప్పలమ్మ తల్లి ఫంక్షన్ కు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో స్వతంత్ర టీవీ రిపోర్టర్ యస్.లక్ష్మణాచారి, మేడా రాకేష్ రోషన్, మొండ్రు సురేష్, షేక్ బాషా, చోడం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక సహాయం...




**ఖమ్మం/ వైరా అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)**
వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆద్వర్యంలో వల్లాపురం కి చెందిన ఎం బిబిఎస్ 2 ఇయర్ చదువుతున్న మాగంటి మధుర కు కాలేజ్ ఫీజ్ నిమిత్తం 10000/- రూపాయలను డాక్టర్ కాపా మురళీకృష్ణ మన్నే కృష్ణ ల ఆర్థికసహాయం తో అందించారు. .ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి అనేది ఎంతో పవిత్ర మైనది అని ఆర్థికం గా వెనుక బడి వైద్య విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థులను దాతలు ఆదుకోవాలి అని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్ టి కోఆర్డినేటర్ ఉంగ్రడు శ్యామ్ బాబు, డిజె ఎస్ లగడపాటి ప్రభాకరరావు, జెసి ఉంద్రు వరలక్ష్మి గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ పాల్గొన్నారు.

## తొలి సిఎం కెసిఆర్ పాలనలో నిండుకుండ లాగా గోదావరి నది

**= ఎల్లంపల్లి నుండి నీటిని వదిలి జనగామ రైతులకు సాగునీరు ఇవ్వాలి**
**= జనగామ రైతులసమస్యల పరిష్కారం కోసం వంటావార్పు కార్యక్రమం**
**=రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**




**జ్యోతి నగర్ అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తొలి సిఎం కెసిఆర్ పాలనలో నిండుకుండ లాగా మారినా గోదావరి నది నేడు ఎడరిని తలపిస్తుంది. గోదారి పరివాహక ప్రాంత గ్రామాల రైతులు సాగునీరు అందక నానా కష్టాలు పడుతున్నారని ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండినీటిని వదిలి జనగామ రైతులకు సాగునీరు ఇవ్వాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం జనగామ గ్రామంలో రైతులతో ఆయన సమావేశం అయ్యారు. అనంతరం మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు మెదలైనవన్నారు. గోదావరినదిలో నీరు లేక ఇసుక తేలిందని గోదావరి పరివాహక ప్రాంతమైన జనగామ రైతులు తమ పంట పొలాలకునీటికోసం గోదావరి నదిలో దాదాపు 600 మీటర్ల మేర బోర్లు వేస్తే గాని నీరు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఎల్లంపల్లి నుండినీటిని వదిలి అన్నారం సుందిళ్ళ గెట్లు మాసివెయాలన్నారు.జనగామ గ్రామ రైతుల సమస్యల పరిష్కారం కోసం శనివారం నాడు గ్రామంలో రైతులతో కలిసి వంటావార్పు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్

## క్రీడాకారులను అభినందించిన మారుజోడు



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్18 :**
జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన రఘునాథపల్లి మండలం లోని వివిధ పాఠశాలలు చెందిన క్రీడాకారులను మాజీ జెడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మారు జోడు రాంబాబు క్రీడాకారులను అభినందించారు, శనివారంజిల్లా స్థాయిలో జరిగిన అండర్ 14లో జరిగే క్రీడల్లో గెలిచి రాష్ట్రస్థాయికి ఎదగాలని కోరారు

## పలు శుభకార్యాలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఎల్ హెచ్ పి ఎస్. రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు రాజేష్ నాయక్....



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)**
కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం(రాళ్ల బంజర) గ్రామానికి చెందిన ఇస్లావత్ రాంప్రసాద్ అరుణ కుమారి ల కుమారుడు చెర్విక్ నాయక్ అన్నం ప్రసన్న కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు.
కుమార్తె పూజాబాయి శ్రీ ఓణీల కార్యక్రమాలకు ఎన్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు రాజేష్ నాయక్ హాజరయ్యారు. చిన్నారిని అక్షింతలేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి. గుగులోతు కృష్ణ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్ దశరథ్ నాయక్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కేశవ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్, వైరా నియోజకవర్గ అధ్యక్షుడు. నాగేశ్వరావు నాయక్, కల్లూరు మండల అధ్యక్షుడు నందు నాయక్, తల్లాడ మండల అధ్యక్షుడు రవి నాయక్, రోశయ్య నాయక్, జానకిరామ్ నాయక్, సాయి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన పిల్లలమర్రి రామారావు నరసమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ తో త్రివేణి ల వివాహం గురువారం జరిగింది. శుక్రవారం గ్రామంలో రిసెప్షన్ వేడుక కు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారుగూడెం మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు దావీదు, కాటయ్య, కొత్తపల్లి వెంకటరత్నం, రాకేష్, అన్నమయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి..

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో భూక్య నరసరావు(48) అనే రైతు గుండెపోటుతో మృతి. భుక్య నరసింహారావు ఇంట్లో ఒకసారిగా కుప్పకూలిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఆస్పత్రికి తరలించగా నరసింహారావు అప్పటికే మరణించాడు. నరసింహారావు మరణ వార్తతో రామచంద్రపురం గ్రామంలో విషాదఛ్చాయనంలో అలముకున్నాయి మృతుడు నరసింహారావు కు భార్యతో పాటు కుమారుడు కూతురు ఉన్నారు.



# 5 స్టార్ రేటింగ్ సాధించిన ఆర్జి ఓ సి ఎం 1





- ఈనెల 21న ఢిల్లీలో బహుమతి ప్రధానం
- అభినందనలు తెలిపిన ఆర్జి-3 జి ఎం

రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 18 అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 3

లోనే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు 1 ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించినట్లు ప్రాజెక్టు అధికారి ఎన్ రాధాకృష్ణ తెలిపారు.బొగ్గు లిగ్నైట్ గనుల పనితీరును స్వీయ మూల్యాంకనం చేయడం, బొగ్గు %డ% లిగ్నైట్ కోసం స్టార్ రేటింగ్ విధానం భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ చే రూపొందించబడింది ఏప్రిల్ 01నుండి అమలు చేయబడుతున్నది.2022-23 పూర్తయిన సంవత్సరానికి, కోల్ కంట్రోలర్ సంస్థ యొక్క డిప్యూటీ డైరెక్టర్ భారత ప్రభుత్వ ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆఫీస్ వారు ఉత్తమ పనితీరు కనబరచిన గనులలో సింగరేణి నుండి ఆర్ జి ఓ సి ఎం ఒకటి గని 5 స్టార్ రేటింగ్ ప్రకటించడం జరిగింది. సింగరేణి సంస్థలో ఉన్న అన్ని గనులు మరియు ఓసీ లలో ఆర్జిఓసిఎం1 మొత్తం 91 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచినదని తెలియజేయుటకు చాలా సంతోషంగా ఉందని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ రాధా కృష్ణ తెలిపారు. బొగ్గు శాఖ మంత్రి చే కొత్త ఢిల్లీ లో ఈ నెల 21వ తేదీన ఈ బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ మూల్యాంకన లో గని కార్యకలాపాలు, పర్యావరణం, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక పనితీరు, ఆర్%డ%ఆర్, ఉద్యోగి సంక్షేమం, రక్షణ మరియు ఉద్యోగ భద్రత వంటి ప్రమాణాలలో ఆర్జీఓ సీ ఎం 1ఉత్తమ పనితీరు ను కనబరిచి 5 స్టార్ రేటింగ్ సాధించేందుకు కృషి చేసిన మేనేజర్ మరియు ఉద్యోగులను, సూపెర్వైసర్లను, అధికారులను, దీనికి సహకరించిన, యూనియన్లను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఘనత సాదించేందుకు కృషి చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్, ఉద్యోగులను, సూపెర్వైసర్లను, అధికారులను, దీనికి సహకరించిన, యూనియన్లను, జిఎం ఎన్ సుధాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు .మరియు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మన కంపెనీకి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.

## అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన ఉమెన్ కమిషన్ మెంబర్లు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 18 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో అంగన్వాడీ సెంటర్లను శుక్రవారం ఉమెన్ కమిషన్ మెంబర్లు కటారి రేవతి, సుధాలక్ష్మి లు తనిఖీ చేశారు. పాఠశాలల్లోని సౌకర్యాల వివరాలు తెలుసుకు న్నారు. వీరి వెంట సూపెర్వైజరు అనిత, అంగన్వాడీ టీచర్లు తిరుపతమ్మ, చంద్రకళ లు వున్నారు.

## కాంట్రాక్టర్లతో యాజమాన్యం కుమ్మక్కు

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 18 అక్షరం న్యూస్:

కాంట్రాక్టర్లతో యాజమాన్యం కుమ్మక్కు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట కొడుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శుక్రవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా పంచుతున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ఎంత మంది కార్మికులకు ఎన్ని డబ్బులు పంచారో వెల్లడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ రూ. 5 వేల చొప్పున లాభాల వాటా పంచితే ఇప్పటి వరకు ఆర్జీ-2 పరిధిలోని సుశీ హైటెక్ కార్మికులకు, ఆర్జీ-3 పరిధిలోని జెమ్కో కార్మికులకు ఎందుకు అందలేదని ఆయన ప్రశ్నించారు. యాజమాన్యం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రతి ఓబీ కంపనీ ఎన్ని నెలు కాంట్రాక్ట్ నిర్వహిస్తే అన్ని నెలలకు గాను నెలకు ఒక మాస్టర్ చొప్పున కార్మికులకు వేతనం చెల్లించడం ఆనవాయితీ కాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కంపనీ సుశీ హైటెక్ ఆర్జీ-2లో సుమారు 700 మంది కార్మికులకు 36 రోజుల వేతనం ఎగవేసినా ఇక్కడి ప్రజాప్రతినిధులు ఎందుకు మిన్నకుండిపోయారని ఆయన ప్రశ్నించారు. మరోవైపు సుశీ హైటెక్, ఇన్‌ఫ్రా, వీ9 పేరుతో కోమటిరెడ్డి కుటుంబం సింగరేణిని హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తుంటే ఇక్కడి మంత్రి వారికి సహకరిస్తున్నాడని ఆరోపించారు. రామగుండం ఎమ్మెల్యే కొంత వరకు కార్మికుల పక్షాన ప్రయత్నం చేయగా ఆయనకు ఇక్కడి మంత్రి కళ్లెం వేసినట్లు తెలిసిందన్నారు. సుశీ కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయంగా రావలసిన 36 రోజుల వేతనాన్ని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఇప్పించాలని అదేవిధంగా యాజమాన్యం బేషరతుగా అందరికీ రూ. 5 వేల లాభాల వాటా చెల్లించి లెక్కలు వెల్లడి చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యానారాయణ గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు తగరం శంకర్‌లాల్, దేవ శ్రీనివాస్, బుర్ర శంకర్‌గౌడ్, గాజుల ప్రసాద్, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, సైండ్ల సత్యం, కాట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



నల్గొండ /అడవిదేవులపల్లి/ అక్టోబర్ 18 /అక్షరం టౌన్ న్యూస్ :

మండల వ్యవసాయ అధికారి జి.సరిత శుక్రవారం నాడు అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని పురుగు మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. పురుగు మందుల నిల్వలు, బిల్లు పుస్తకాలు,రిజిస్టర్ లు తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం పురుగు మందులు క్రయ విక్రయాలు జరపాలని, రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని పురుగు మందుల దుకాణాదారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు పాటించనిచో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నల్గొండ /అడవిదేవులపల్లి/ అక్టోబర్ 18 /అక్షరం టౌన్ న్యూస్ :

అడవిదేవులపల్లి మండలం లో ఉల్సాయిపాలెం మరియు మొల్కచెర్ల గ్రామం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం నాడు తహసిల్దార్ సురేష్ బాబు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో 17 శాతం తేమగలిగిన వరి ధాన్యాన్ని తీసుకొచ్చి 500 రూపాయలు బోనస్ తో కలిపి 28 20 రూపాయలు పొందవచ్చు అన్నారుఈ కార్యక్రమం లో తహసీల్దార్ సురేష్ బాబు మరియు మండల వ్యవసాయ అధికారి జి సరిత ఏపీఎం శేషయ్య మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ సీసీ విజయ్ కుమారి, మరియు మండలనాయకులు బండి నాగేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.ంం

## అంగన్వాడి పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**అంగన్వాడీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 18(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, కొత్తకొండ గ్రామంలోని అంగన్వాడి 1 వ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు. నెలకోసారి 2 నుంచి 5 ఏండ్ల పిల్లలకు చేసే ఆరోగ్య పరీక్షల వివరాలు ఆరా తీశారు. పిల్లల వయసుకు తగ్గ బరువు,ఎత్తు, ఎదిగేందుకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాల గూర్చి ఐసిడిఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం రికార్డులను అడగగా, వారు యాప్ లో రోజు అప్లోడ్ చేస్తున్నామని తెలిపారు. మాన్యువల్ రికార్డులను మెయింటైన్ చేయడం లేదా అంటూ అసహనం వ్యక్తం చేశారు. అండర్ వెయిట్ పిల్లల పై ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారని ఐసిడిఎస్ అధికారులను అడిగారు. వారు బాలామృతం ఇతర పౌష్టికాహారం అందిస్తున్నట్లు, వైద్యులు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీల్లో విద్యుత్ కనెక్షన్లు లేకపోవడంతో పిల్లల ఇబ్బంది చూసి వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అనంతరం అంగన్వాడీలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే అక్షయపాత్ర ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం, వంటగది, స్టోర్ రూమ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జయంతి, సిడిపిఓ స్వరూప, డిసి సుమలత, డాక్టర్ మనోహర్, ప్రణీత, మౌనిక, ఎంపీడీవో వీరేశం, నాయబ్ తహసిల్దార్ సూర్య, ఎంపీఓ నాగరాజు, పి ఆర్ ఏ ఈ వినయ్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం..సన్నాలపై రూ .500 బోనస్

- రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో పంట డబ్బులు జమ
- అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి



హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 18(అక్షరం న్యూస్):


ప్రభుత్వం ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో పంటలు విక్రయించిన రైతులకు రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయడం జరుగుతుందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో పంట కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. వడ్లకు ప్రభుత్వ కనీసం మద్దతు ధర 'ఎ' గ్రేడు రకం రూ .2320, సాధారణ రకం రూ .2300 ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంటలు సన్న రకాలకు రూ.5 వందలు బోనస్ అందుతుందన్నారు. 33 రకాల వడ్లను సన్నలుగా గుర్తించామన్నారు. ప్రయివేటు మిల్లర్లకు అమ్మితే బోనస్ రాదని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతులు ప్రభుత్వ పంట కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 154 కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు. అనంతరం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ నాగపద్మజ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, డిపిఎం ప్రకాష్, ఏవో పద్మ, నాయబ్ తహసిల్దార్ సూర్య, ఎంపీడీవో వీరేశం, ఏపిఎం దేవానంద్, ఏపీవో కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్, అనిల్, ఏఈఓ సుమలత, వీరభద్ర స్వామి మహిళా సమైక్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

**బలిగొంటున్న బావి.. పూడ్చాలంటున్న గ్రామస్తులు**

హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 18(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న ఇంజన్ బావి ముగ్గురి ఉసురు తీసింది. ప్రమాదకరంగా ఉన్న బావిలో పడి గతంలో ఇద్దరు చనిపోగా, ఈ నెల 7 న గ్రామానికి చెందిన లోకిని పోచమ్మ పడి ప్రాణాలు పోగొట్టుకుంది. బావిని పూడ్చాలంటూ, గతంలో ప్రజావాణి, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ముగ్గురిని బలిగొన్న బావి, ఇంకెంత మందిని బలి తీసుకుంటుందోనని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మృత్యు ఘటికలు మోగిస్తున్న బావిని పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ నాగరాజును వివరణ అడగగా ఉపాధి హామీలో ప్రతిపాదనలు సిద్ధం చేసి బావిని పూడ్చేందుకు చర్యలు చేపడతామన్నారు.



# విద్యార్థి పైన దాడి చేసిన ప్రైవేట్ స్కూల్ పై జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 18 (అక్షరం న్యూస్):

విద్యార్థి పైన దాడి చేసిన వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూలు యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు పెట్టి అలాగే నిబంధనలకు విరుదంగా సెల్లార్ లో నడిపిస్తున్న పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని ఉపాధ్యాయుడు చెవిపై కొట్టడంతో విద్యార్థి కర్ణభేరి రంధ్రం పడి హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు, అలాగే ఈ పాఠశాల నిబంధనలకు వ్యతిరేకంగా సెల్లార్ బిల్డింగ్ లాంటి చీకటి గదిలో ఎలాంటి సేఫ్టీ రూల్స్, నిబంధనలకు విరుద్ధంగా విద్యాలయాలను నడిపిస్తూ లాభాపేక్షనే లక్ష్యంగా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను నడిపిస్తున్నారాని ఇప్పటికైనా స్పందించి సంబంధిత పాఠశాలపై, మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లాలో అనేక పాఠశాలలు ఇలానే ఉన్నాయి ఇతర పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ జిల్లా కన్వీనర్ లోప్పెల్లి రాజు రావు లా ఫోరమ్ విభాగ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్ ఎల్లగందుల శ్రీనివాస్ గూట్ల రాహుల్ పాల్గొన్నారు..

# స్కాలర్షిప్ విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి

- ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్
- రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన విద్యార్థులు



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 18 అక్షరం న్యూస్

ఏబివిపి పెద్దపల్లి ఆధ్వర్యంలో పెండింగ్ ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ బస్టాండ్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు 7800 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని దీని కారణంగా వివిధ కళాశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని అన్నారు గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి మరోవైపు తెలంగాణలో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుందని ఆగ్రహించారు ఈ ప్రభుత్వంతో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదని స్కాలర్షిప్ లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళాలి అంటే సర్టిఫికేట్ అవసరం కానీ కలశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని గత కొన్ని రోజులుగా ప్రవేటు యాజమాన్యం రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్నారని అయిన ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికీ సోయి లేకుండా పోయిందని తెలిపారు కాబట్టి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేయడం జరుగుతుందని లేని పక్షంలో విద్యార్థుల పక్షాన తప్పకుండా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అలాగే పెండింగ్ లో ఉన్న 7800 కోట్లు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి సాయి తేజ అజయ్ ఎస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ ఓమేష్ ఎస్ఎఫ్డి జిల్లా కన్వీనర్ రిషి నగర కార్యదర్శులు అరవింద్ వంశీ నాయకులు సందీప్ గణేష్ విక్రాంత్ దినేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యం....!





**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.**

**కోనరావుపేట మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ ఆకస్మిక తనిఖీ.**

**మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం.**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 18 (అక్షరం న్యూస్):

ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్,జూనియర్ కాలేజీ లను ప్రభుత్వ విప్ ఆకస్మిక తనిఖీ చేశారు..

ఈ సందర్భంగా పాఠశాలలో,కాలేజీ లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో శుద్ధజల కేంద్రంలో ఇబ్బంది ఉందని తెలపగ దానిని పరిశీలించి నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు..మోడల్ స్కూల్ కు బోర్ మోటార్,వంట గది షెడ్డు మంజూరు చేశారు..విద్యార్థుల సౌకర్యార్థం సరైన సమయానికి బస్సు లు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు..విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పాఠశాల విద్యాలయం బాధ్యులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు..

స్పషల్ డ్రైవ్ చేపట్టాలి

మోడల్ స్కూల్ పరిసరాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను,కట్టెలను తొలగించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు..

ఉత్తమ ఫలితాలు సాధించాలిలి

పాఠశాల కళాశాల విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు..పదవ తరగతిలో 10/10 సాధించాలని తెలిపారు.. 10/10 సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్మానం చేపిస్తానని తెలిపారు..

# ఏ.టి.సి కోర్సుల పై విస్తృత ప్రచారం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపల్లి, రామగుండం ఐటిఐ లలో ఏటిసి కేంద్రాల ఏర్పాటు
- ఒక్కో ఏటిసి కేంద్రంలో 6 కోర్సులలో 172 సీట్లు
- ఏటీసీ కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 గడువు
- అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్
- పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-18 అక్షరం న్యూస్‌బీ




జిల్లాలో ఐటిఐ కేంద్రాల లో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల పై పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా హైదరాబాదులో ఒకేసారి 65 ఏటిసి కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. మొదటి దశలో 25 ఏటీసీ కేంద్రాలలో ప్రభుత్వం అడ్మిషన్స్ ప్రారంభిస్తుందని, దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు వచ్చాయని అన్నారు.

మన జిల్లాలో ఉన్న ఐటిఐ రామగుండం, ఐటిఐ పెద్దపల్లిలో 2 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడం జరిగిందని అన్నారు. మన జిల్లాలో ఉన్న 2 ఏ.టి.సి కేంద్రాలు మొదటి దశలో ఎంపిక కావడం జరిగిందని , ఒక్కో చోట 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.

జిల్లాలోని ఏ.టి.సి లలో అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30, 2024 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుందని అన్నారు. మన జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ %ఒ% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులలో 40 సీట్లు ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చుయల్ వెరిఫైర్(మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు.

ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టిస్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. ఐటీఐ పెద్దపల్లి లోని ఏటిసి కేంద్రంలో 172 సీట్లకు 110 పైగా సీట్లు ఇప్పటి వరకు భర్తీ జరిగాయని, రామగుండం ఏటీసీ కేంద్రంలో 35 సీట్లు మాత్రమే నిండాయని, జిల్లాలో ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం %ఊఙ.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ% ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, టిసి, ఆధార్ కార్డ్) పెద్దపల్లి ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంలో ప్రవేశాలకు కనీస వయసు 14 సంవత్సరాలు మాత్రమేనని అన్నారు.

ఏ.టి.సి కేంద్రం భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కోర్సులకు సంబంధించి అవసరమైన పరికరాల సైతం జిల్లాకు చేరుకున్నాయని అన్నారు. సెలవు దినాలలో కూడా అడ్మిషన్స్ స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి, పెద్దపల్లి, రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్స్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఇచ్చిన స్క్రిప్టును చదువుతున్న పీసీసీ అధ్యక్షుడు

- బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు
- మీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పండి
- మహేష్ కుమార్ గౌడ్ వాఖ్యలపై మాజీ మంత్రి కొప్పుల తీవ్ర ఆగ్రహం



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 18 అక్షరం న్యూస్

ఉద్యోగాల నియామకాలపై పూర్తి అవగాహన లేక పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి ఇచ్చిన స్క్రిప్ట్ ను చదువుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 9 నెలల్లో 50 వేల పైచిలుకు ఉద్యోగాలు నియమాకాలు పూర్తయినట్లు ముఖ్యమంత్రి మంత్రులు ఇప్పుడు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గొప్పలు చెప్పుకుంటున్నారని బిఆర్ఎస్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు ఉద్యోగాల భర్తీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇష్టమొచ్చినట్టు అబద్దాలు ఆడుతుంటే వాటికీ పీసీసీ అధ్యక్షులు వంత పాడుతున్నారని కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చిడు కాదని దమ్ము ధైర్యం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 9 నెలల్లో ఇచ్చిన ఉద్యోగాలకు ఏ తేదీన నోటిఫికేషన్ ఇచ్చారు వాటికి రాత పరీక్షలు ఎప్పుడు నిర్వహించారు వాటి ఫలితాలు ఎప్పుడు విడుదల చేశారు నియామక పత్రాలు ఎప్పుడు ఇచ్చారో రాష్ట్ర ప్రజలను తెలపాలని కొప్పుల ఈశ్వర్ సవాల్ చేశారు ఎన్నికల్లో కాంగ్రెస్ నిరుద్యోగులకు అనేక వాగ్దానాలు చేసిందని అయితే వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పూర్తి చేస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాలను మహేష్ కుమార్ గౌడ్ మరిచి పోతే ఎలా అని అన్నారు గత 10 ఏళ్ళలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల 3 వేల ఉద్యోగాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని ఇందులో 1 లక్ష 60 ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని కొప్పుల ఈశ్వర్ తెలిపారు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణలో 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన ఉద్యోగ నియామకాలపై చాలా సార్లు కెటిఆర్ వివరించారని కొప్పుల ఈశ్వర్ గుర్తుచేశారు గత పదేండ్లలో ప్రభుత్వంలో ఐటీ సేవల రంగంతో పాటు 12 ప్రధాన రంగాల్లో భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టామని ముఖ్యంగా ఐటీ సేవల రంగంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సుమారు 15 లక్షల ఉద్యోగాలు లభించాయని ఐటీ పరిశ్రమల మంత్రిగా కేటీఆర్ చేసిన ప్రత్యేక కృషితో పెద్ద ఎత్తున ఐటీ బ్యాంకింగ్ బీమా సంస్థలు రాష్ట్రంలో కొలువుదీరాయని అన్నారు రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరగడంతో ఆహారశుద్ధి రంగం పై దృష్టి కేంద్రీకరించిన కేసీఆర్ సర్కారు ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు అలాగే గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో గ్రూప్స్ డీఎస్సీ అభ్యర్థులు నిరుద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ల కోసం రోడ్ల మీదకు వచ్చి నిరసనలు చేస్తుంటే రేవంత్ రెడ్డి సర్కార్ కు చీమకుట్టినట్లైనా లేకపోవడం చాలా బాధాకరమని అని అన్నారు సమస్యలకు పరిష్కారం చూపాల్సిన ముఖ్యమంత్రి రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనా కొనసాగుతున్నారు నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని వారి కోసం పోరాడుతామని కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా... జనగామ రవి



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 18 అక్షరం న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడుగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన జనగామ రవిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని విడుదల చేశారు మహిళా మండల అధ్యక్షురాలు బుర్ర స్వరూప, మండల ప్రధాన కార్యదర్శిగా కాసరల సాగర్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జనగామ రవి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ కి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా అన్నయ్య గౌడ్



పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 18 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా, సుల్తానా బాద్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ సందర్భంగా అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ.. తనను ఈ పదవిలో నియమించిన సీఎం రేవంత్‌రెడ్డికి, సహకరించిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాల్లోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అన్నయ్య గౌడ్, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హాజరుకానున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 18: మండలంలోని కంచనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్య%శీ% కొనుగోలు కేంద్రంను స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ప్రారంభించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమానికికాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మహిళలు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## మల్లారం గ్రామంలో మంచినీటి సహాయకుల నాలుగవ రోజు శిక్షణ శిబిరం..



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

శుక్రవారం తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామం రైతు వేదికలో గత మూడు రోజులుగా జరుగుతున్న తల్లాడ మండలంలోని గ్రామాల మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం నాలుగవ రోజు శిక్షణ శిబిరాన్ని సందర్శించి హ్యాండ్ బోర్ ట్రైనింగ్ గురించి,రిపేర్ గురించి, తల్లాడ మండల ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి సత్తుపల్లి ఆర్డబ్ల్యూఎస్ డీఈ జయలక్ష్మి , తల్లాడ మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సింధు మల్లవరం గ్రామ కార్యదర్శి సిద్ధిక్ మియా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామాల మంచినీటి సహాయకులు, మిషన్ భగీరథ హెల్పర్స్, హ్యాండ్ బోర్ రిపేరింగ్ కిషోర్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత చికిత్సా శిబిరం........




ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

శుక్రవారం ఖమ్మం లోని స్తంభాద్రి హాస్పిటల్లో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకట నారాయణ ల ఆధ్వర్యంలో విశ్రాంత పోలీసు అధికారులకు గుండె మరియు నాడీ వ్యవస్థల వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ మరియు డాక్టర్ గట్టినేని సురేష్ లు ఉచిత హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు ఎంతో శ్రమకోర్చి కుటుంబాలకు దూరంగా ప్రజాసేవలో నిమగ్నమై ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఉంటున్నారని, అందువల్ల ఎన్నో అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, విశ్రాంత పోలీస్ అధికారులను కూడా వృద్ధాప్య సంబంధిత సమస్యలతో పాటు గత అనారోగ్య సమస్యలు వెంటాడుచున్నాయని, అందుకే అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల అభ్యర్థన పై ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి వారి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, హాస్పిటల్ పిఆర్ఓ ఇషాక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రూ.500 బోనస్? ఇచ్చేది ఈ రకాలకే




లిస్ట్?లో మీరు పండించిన ధాన్యం ఉందా? చెక్? చేసుకోండి

పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్

ఈ సీజన్? నుంచే సన్నాలకు రూ.500 బోనస్? ఇస్తామని ప్రకటించిన సర్కార్? – 33 రకాలకు సన్నాలుగా గుర్తింపు వీటితో పాటు ధాన్యం పొడవు, వెడల్పులు కొలిచాకే బోనస్ వర్తింపు ఇప్పుడు వరి పండించే ఏ రైతు నోట విన్నా బోనస్ మాటే వినిపిస్తుంది. సన్నాలకే బోనస్? ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. అందులోనూ కొన్ని రకాల ధాన్యాల పేర్లు చెప్పి, వాటినే సన్నాలుగా పరిగణిస్తామని వెల్లడించింది. అయితే అలాంటి విషయాలు ఏవీ రైతులకు తెలియడం లేదు. ఈ విషయాల్లో రైతులకు ఎన్నో సందేహాలు ఉన్నాయి. అసలు ఏ రకం వరికి బోనస్? ఇస్తారు? వాటి కోసం ఎలాంటి నిబంధనలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. రాష్ట్రంలో వర్షాకాలం వరి ధాన్యాన్ని పౌర సరఫరాల, సహకార, ఐకేపీ, మార్కెట్? కమిటీ అధికారులు ఇప్పటికే సేకరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్? ధాన్యానికి రూ.500 బోనస్? చెల్లించనుంది. అయితే ఈ బోనస్?ను కేవలం సన్న ధాన్యానికి మాత్రమే ఇస్తామని స్పష్టం చేసింది. ఇప్పటికే బోనస్?ను ఇవ్వడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. సన్నాల్లోని 33 రకాలకు ఈ బోనస్?ను వర్తింపజేశారు.

ధాన్యాన్ని కొలిచి : ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం గింజ పొడవు, వెడల్పు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అని తెలుసుకోవడానికి మైక్రో మీటర్లను ఏర్పాటు చేశారు. పొడవు 6 మిల్లీమీటర్ల కంటే తక్కువ, వెడల్పు రెండు మిల్లీమీటర్ల కంటే ఎక్కువ కాకుండా ఉండాలి. ధాన్యం తేమ 17 శాతానికి మించనప్పుడు మాత్రమే కొనుగోలుకు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వీటికే రూ.500 బోనస్?ను ఇవ్వనున్నారు. బోనస్? వర్తించే వరి ధాన్యం రకాలు ఇవే :

కంపసాగర్ వరి–1 (కేపీఎస్ 2874)
సిద్ధి(డబ్ల్యుజీఎల్44)
జగిత్యాల్ వరి– 3(జేజీఎల్ 27356)
సాంబ మసూరి ( బీపీటీ 5204)
జగిత్యాల్ వరి– 2(జేజీఎల్ 28545)
వరంగల్ సన్నాలు (డబ్ల్యుజీఎల్32100)
వరంగల్ సాంబ(డబ్ల్యుజీఎల్ 14)
పొలాస ప్రభ (జేజీఎల్ 384)
జగిత్యాల్ మసూరి (జేజీఎల్11470)
తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048)
మానేరు సోనా (జేజీల్ 3828)
కృష్ణ (ఆర్ఎన్ఆర్ 2458)
వరంగల్ వరి– 2 (డబ్ల్యుజీఎల్ 962)
వరంగల్ వరి – 1119
కూనరం వరి– 2 (కేఎన్ఎం 1638)
ఎంటీయూ 1271
కూనరం వరి– 1 (కేఎన్ఎం 733)
రాజేంద్రనగర్ వరి – 4 (ఆర్ఎన్ఆర్ 21278)
కరీంనగర్ సాంబ (జేజీఎల్ 3855)
అంజన (జేజీఎల్ 11118)
జగిత్యాల సాంబ (జేజీఎల్ 3844)
జగిత్యాల సన్నాలు (జేజీఎల్ 1798)
సోమ్‌నాథ్ (డబ్ల్యుజీఎల్ 347)
ఆన్ఆర్ఆర్ 31479(పీఆర్సీ)
శోభిని (ఆర్ఎన్ఆర్ 2354)
ప్రత్యుమ్న (జేజీఎల్ 17004)
సుగంధ సాంబ (ఆర్ఎన్ఆర్ 2465)
నెల్లూరు మసూరి (ఎన్ఎల్ఆర్ 34449)
హెచ్ఎంటీ సోనా
ఆన్ఆర్ఆర్ 31479(పీఆర్సీ)
కేపీఎస్ 6251 (పీఆర్సీ)
జేజీఎల్ 33124 (పీఆర్సీ)
మార్టేరు మసూరి (ఎంటీయూ 1262)
మార్టేరు సాంబ (ఎంటీయూ 1224)

# నెల రోజుల్లో ఎస్సీ,ఎస్టీ పెండింగ్ కేసులన్నీ పరిష్కారం కావాలి



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) అక్టోబర్ 18 :

జిల్లా లో ఉన్న ఎస్సీ ఎస్టీలకు సంబందించిన పెండింగ్ కేసులన్నీ త్వరగా పరిష్కారం అయ్యేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలనీ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు

శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరన్స్ హల్ లో ల్యాండ్, అట్రాసిటీస్ సమస్య ల పైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ సంక్షేమ, కార్పొరేషన్,రెవెన్యూ, పోలీస్, ట్రైబల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూపెండింగ్ ఉన్న ల్యాండ్, అట్రాసిటీస్ కేసులన్నీ నెల రోజుల్లో పరిష్కారం అయ్యే దిశగా కృషి చేయాలన్నారు, స్పెషల్ డ్రైవ్ పెట్టుకొని పెండింగ్ కేసులు లేకుండా వివిధ శాఖల అధికారులు కసరత్తు చేయాలన్నారు ప్రతీ ఒక్కరికి చట్టం మీద భయం ఉండాలని... భారత రాజ్యాంగం పట్ల అందరం గౌరవం కలిగి ఉండాలన్నారు,యాక్షన్ ప్లాన్ ప్రకారంగా సివిల్ రైట్స్ డే ని మొక్కుబడిగా కాకుండా గ్రామ సెంటర్ లో మీటింగ్ పెట్టి,చట్టాల మీద ప్రజలకి అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలన్నారు అలాగే విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా ప్రతీ 3 నెల లకి ఒకసారి పెట్టాలన్నారు, ఎస్సీ ఎస్టీల పైన సమాన గౌరవం కలిగి ఉండాలన్నారుజిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ... జిల్లా లో ఉన్న ఎస్సీ ఎస్టీల ప్రజల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం అలాగే,వారి సమస్య లను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు జిల్లాలో మొత్తం 3 నియోజకవర్గాలు ఉండగా.. పాలకుర్తి నియోజకవర్గంలో ఎస్సీ పాపులేషన్ 18% ఉండగా, ఎస్టీ పాపులేషన్ 22%, జనగాం నియోజకవర్గంలో ఎస్సీ 19%, ఎస్టీ 8%,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో ఎస్సీ లు 25% ఉండగా ఎస్టీ లు 8% శాతం మంది జనాభా ఉన్నారన్నారు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల కి సంబందించిన పేమెంట్ విషయం లో ఎలాంటి ఆలస్యం లేకుండా...

కేసులకు సంబందించిన ఫైల్ లకు టోకెన్ జనరేట్ చేసి పేమెంట్ చెల్లింపు కోసం ప్రత్యేకంగా ప్రణాళిక పెట్టుకున్నామన్నారు నిర్దేశిత సమయంలో విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ, ఎస్సీ ఎస్టీ సమస్య లని చర్చించి,వాటి పరిష్కార దిశగా వివిధ శాఖల అధికారులు కృషి చేస్తున్నారన్నారు

ప్రతీ నెల చివరి వారం అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే ని నిర్వహిస్తున్నామని... ఆ కార్యక్రమం లో ఎస్సీ, ఎస్టి చట్టాల పైన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నమన్నారు

భారతీయ న్యాయ సంహిత ప్రకారం గా ఎస్సీ, ఎస్ టి కేసుల కు సంబందించిన బాదితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు ఈ సమావేశం లో డీసీపీ రాజమహేంద్ర నాయక్,అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఎస్సీ , ఎస్,టి కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, లక్ష్మి నారాయణ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ మాధవిలత,టీడీఓ ప్రేమకళ, ఏసీపీ లు,అన్ని మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

## తెలంగాణా మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర నూతన కమిటీ నియామకం

–అధ్యక్షులుగా బైర శంకర్ , ప్రదాన కార్యదర్శిగా మహమ్మద్ అబ్దుల్ మోహిద్ ఎన్నిక

హైదరాబాద్/అక్టోబర్ 18

తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక జరిగింది. హైదరాబాద్ లోని అబిడ్స్– గన్ ఫౌండరీ లోని మీడియా ప్లస్ ఆడిటోరియమ్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో నూతన రాష్ట్ర కమిటీ ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు గా బైర శంకర్ ని ,ప్రదాన కార్యదర్శి గా మహమ్మద్ అబ్దుల్ మోహిద్ ను ఎన్నుకున్నారు .ఉపాధ్యక్షులుగా ఎర్రవల్ల బాలరాజ్ , కామిశెట్టి శ్రీనివాస్ రావ్ , మెరగు పవన్ కుమార్ , కొత్తపల్లి సత్యనారాయణ లు ఎన్నికయ్యారు . రాష్ట్ర కోశాదికారిగా కె. శ్రీనివాస మూర్తి, రాష్ట్ర జాయింట్ కోశాదికారి గా బీ. కోటేశ్వరమ్మ ,స్టేట్ జాయింట్ సెక్రెటరీ లుగా ఎండీ. అన్వర్, రాము పిన్ని , సీఎచ్ శ్రీనివాస్ , షేక్ రఫీ లు ఎన్నికయ్యారు .

లాగే స్టేట్ లీగల్ అడ్వైజర్ గా రాయల ఉదయ్ కుమార్ లు , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ లు గా బీ. రామారావ్ , ఊరడి సతీష్, చల్లా కృష్ణ , కొడుమూరి ప్రవీణ్ , గందే నాగరాజు ,నగునూరి శ్రీనివాస్ లు నియామకం అయ్యారు . అలాగే రాష్ట్ర కార్యదర్శి గా బూరుగు ముకేష్ ని , స్టేట్ వుమెన్ వీ.ఎల్ .ఈ కొ ఆర్డినేటర్ లుగా టీ. ఉమారాణి , అక్కమూరి విజయలక్ష్మి , కాశం కీర్తన. బోనాల శారద లు, నియామకము అయ్యారు.

అలాగే స్టేట్ స్పోక్ పర్సన్ లుగా పీ. కమరొద్దీన్ , కామోజీ వేణు గోపాల్ లు , రాష్ట్ర స్పోక్ పర్సన్ గా జాజమ్ శ్రీనివాస్ లుగా , స్టేట్ ఏక్సిక్యూటివ్ మెబర్స్ గా ఆరే భాస్కర్ , బీ. రంజిత్ నాయక్ , కె . దేవయ్య , ఏమే . ముజాయిడ్, మహమ్మద్ అజర్ , చింత లక్ష్మణ్, గజ్జి రాజు , అంజాల బిక్షపతి , సురేష్ ,సిఎచ్ శ్రీకాంత్, అనుమాండ్ల కిషోర్ , యాంశాని సంతోష్ బీ . రాజేష్ ,కంపల్లి సాయతీష్ ,సి. ఎచ్ రాజు , ఉప్పాల లక్ష్మీకాంత్ , జీడి శ్రీనివాస్, కె. ఎల్ నారాయణ రావ్ , వీ. క్రాంతి కుమార్ రెడ్డి , ఏం . విజయ్ కుమార్ , గోనె విశ్వనాథం , బండారి రాజ్ కుమార్ , గుజ్జి నాగరాజు , జీ .ప్రవీణ్ కుమార్ , ఎండీ . ఫయాజ్ , కేహన్నబోయిన రాజు మహమ్మద్ ఖాజా పాషా , గుణహత శివ ప్రసాద్ , కె. సంతోష్ కుమార్ , మహమ్మద్ జానీ , మీర్జా హీధయత్ బేగ్ లను నియమించారు . ఈ సందర్భముగా రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికయిన బైర శంకర్ మాట్లాడుతూ మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని , మీసేవ లో కొత్త సర్వీసులు వచ్చేంధుకు ప్రభత్వము నుండి అనుమతులు తీసుకుంటాను అని , మీసేవ నిర్వాహకులకు కమీషన్ పెంచేందుకు కృషి చేస్తాను అని అన్నారు . ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం లోని అన్నీ జిల్లాల నుంచి మీసేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు .



# కొలిమికుంట అంగన్వాడీ కేంద్రములో జరిగిన శుక్రవారం సభ

చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 18 (అక్షరం న్యూస్ )




చొప్పదండి మండలంలోని కొలిమికుంట లో శుక్రవారం సభ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శుక్రవారం సభ యొక్క ప్రాముఖ్యత గురించి, గర్భిణీ దశ నుండి బాలింత దశ వరకు ఉన్న వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి, పోషకాహార ప్రాముఖ్యత, అనీమియా రక్తహీనతల గురించి కిచెన్ గార్డెన్,పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు నార్మల్ డెలివరీస్ ఆరోగ్య మహిళ ప్రోగ్రాం గురించి అవగాహన కల్పించారు .అలాగే పిల్లల ఎత్తు, బరువు తరచూ అంగన్వాడీ కేంద్రం లో సరి చూసుకోవాలి అని తల్లిదండ్రులకి సూచించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ మల్లీశ్వరి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ మహిళ మృతి

గోపాల్ రావ్ పేట కి చెందిన ఆలువాల రమ్యకృష్ణ మృతి

చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 18 (అక్షరం న్యూస్ )



రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ మహిళ అలువాల రమ్యకృష్ణ (భర్త పేరు అలవాల విష్ణు, జాతీయ యువజన అవార్డీ). అనే మహిళ నిన్న ఆసుపత్రి లో మరణించారు.

అలువాల విష్ణు -రమ్యకృష్ణ దంపతులు 13వ తేదీ ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.ఈ ప్రమాదంలో రమ్యకృష్ణ తలకు గాయమై కోమాలోకి వెళ్ళి హైదరాబాద్ లోని నిమ్స్ లో ఆరు రోజులు మృత్యువుతో పోరాటం చేసి చివరకు మృతి చెందారు.ఆమె చివరికి ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు. ఆమె భర్త విష్ణు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు.

# భద్రాచల రామాలయం అభివృద్ధి జరిగితేనే, భద్రాచల ప్రాంతం అభివృద్ధిలో ముందు అడుగు వేస్తుంది..




భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్..

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ : ఇటీవల భద్రాచల రామాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధుల విడుదలకు సంబంధించి ఒక జీవోను జారీ చేయడం జరిగింది. ఆ నిధుల ద్వారా భద్రాచల రామాలయ అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఈరోజు భద్రాచల గ్రామపంచాయతీలో పీసా గ్రామ సభను ఐటిడిఎ పిఓ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క పిసా గ్రామ సభలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ పాల్గొని మాట్లాడుతూ.... పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అనేక మోసపూరిత హామీలతో భద్రాచలం రామాలయ దేవస్థానం మరియు ఈ ప్రాంతం ప్రజలు అభివృద్ధికి నోచుకోకుండా పదేళ్లు మోసపోయారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం వచ్చి భద్రాచల ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని చెప్పారు, ఆ మాటకు కట్టుబడి ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భద్రాచల రామాలయ అభివృద్ధి కొరకు నిధులను విడుదల చేసిందని, అభివృద్ధి పనులకు గాను భూసేకరణ అవసర నిమిత్తం రామాలయ చుట్టుపక్కల ఇంటి స్థలాలను తీసుకోవలసి వచ్చిందని. రామాలయ అభివృద్ధి కొరకు ఇంటి స్థలాలను ఇస్తున్నటువంటి ప్రతి ఒక్కరికీ వారికి కావలసిన నష్టపరిహారం అందించి, తద్వారా వారి ఇష్టపూర్వక మేరకే భద్రాచల రామాలయ అభివృద్ధికి ఉపయోగించుకుంటారని. ప్రభుత్వం వారిస్తున్న ప్యాకేజీ వారికి చాలదని ప్రజలు ఈరోజు జరుగుతున్నటువంటి పీసా గ్రామసభ ద్వారా ఇక్కడున్నటువంటి ఉన్నతాధికారుల దృష్టికి ప్రజలు వారికి కావలసిన నష్టపరిహారాన్ని, వసతులను తెలియజేస్తే అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటారనీ. గత 30,40 ఏళ్లుగా అద్దె భవనాలలో రామాలయం ముందు వ్యాపారాలు నిర్వహిస్తున్నటువంటి వారికి కూడా అధికారులు గుడి పరిసర ప్రాంతాలలో ఒక స్థలాన్ని సేకరించి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసి వ్యాపారాలు నష్టపోయిన వారికి అద్దెకు ఇచ్చే విధంగా ఆలోచన చేయాలని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే విధంగా అధికారులు చొరవ చూపాలని పిసా గ్రామసభ వేదిక పై ఉన్న అధికారులను ఆయన కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనులకోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

60 కోట్ల రూపాయల ప్రతిపాదనలు అందజేత



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ : నియోజకవర్గంలో భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు ప్రధాన రహదారి వెడల్పు మరియు మరమ్మత్తులకు, ఇతర అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని వారి ఛాంబర్ లో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిస్థితిని నెలకొన్న సమస్యలను పూర్తిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వివరించి అభివృద్ధికోసం నిధులు కేటాయించవలసిందిగా వినతి పత్రంతో పాటుగా 60 కోట్ల రూపాయల ప్రతిపాదనలు అందించారు.సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషిచేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో నిధులు కేటాయిస్తామని తెలిపారు.

# స్థానిక వ్యాపారస్తులకు పునరావాసం కల్పించి భూసేకరణ చేపట్టాలి

**ఐటీడీఏ పీవో కి వినతి పత్రం అందించిన సిపిఐఎం బృందం**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ : స్థానిక భద్రాచలం గ్రామపంచాయతీ నందు జరిగిన గ్రామసభలో భద్రాచలం పట్టణంలోని రామాలయం మాడవీధుల అభివృద్ధి కొరకు వారికి ఇచ్చే ప్యాకేజీ విషయంలో చర్చించడం కొరకు జరిగిన గ్రామసభ నందు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మరియు సిపిఎం పార్టీ నాయకులు పాల్గొని ఇప్పటికే తెలంగాణ పేరుతో విభజించిన భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని రామాలయం అభివృద్ధి జరిగితేనే భద్రాచలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆ పేరుతో అక్కడున్నటువంటి వ్యాపారులు ,చిరు వ్యాపారులు , పొట్ట కొట్ట వద్దని వారికి ప్రత్యామ్నాయం వ్యాపార సముదాయం ఏర్పాటు చేయాలని భూమి ఇచ్చి నష్టపోయిన గృహముదాయాలకి వ్యాపార సముదాయాలకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చి వారికి పక్కా గృహాలు నిర్మించాలని అదేవిధంగా పట్టణంలోని ఏఎంసీ కాలనీలో డ్రైనేజీ సమస్య పైన ,డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలని, స్థానికంగా అనేక కాలనీలో రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని విద్యుత్ స్తంభాలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి రూపంలో ఐటీడీఏ పీవో భద్రాచలం గ్రామపంచాయతీ ఇన్చార్జి కి దరఖాస్తులు ఇవ్వటం జరిగినది. ఈరోజు గోదావరి స్థానాలు రేవు వద్ద నలుగురు మునిగిపోతుండగా అక్కడే ఉన్న ఫోటోగ్రాఫర్ తను ప్రాణాలకు తెగించి లక్ష్మణ్ అనే వ్యక్తి వారిని కాపాడార ని దీనికి ప్రధాన కారణం అక్కడ స్విమ్మర్స్ లేకపోవడం సరైనటువంటి భద్రతా చర్యలు చేపట్టక పోవటం వలన అనేక సంఘటనలు ప్రమాదాలు జరిగి అనేకమంది యాత్రికులు చనిపోతున్నారని దీనిపై వెంటనే దేవస్థానం అధికారులు భద్రత చర్యలు చేపట్టి వెంటనే స్విన్నర్స్ ని, బోట్లను నియమించడానికి కృషి చేయాలని వినతి పత్రంఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండారు శరత్ బాబు , సున్నం గంగా, రత్నం , ఆది ,పో, గంగా ,సుధా, సీత, రాము, వాసు , అనేకమంది స్థానిక ప్రజలు సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# రామాలయం అభివృద్ధి జరగాలి.

**కానీ అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం జరగవద్దు.**

**బిఆర్ఎస్ నేత ఆకోజు సునీల్ కుమార్.**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ : గ్రామపంచాయతీ కార్యాలయంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం రామాలయం అభివృద్ధి జరిగితే భద్రాచలం వాస్తవిలుగా బిఆర్ఎస్ పార్టీగా స్వాగతిస్తామని..

కానీ అభివృద్ధి పేరుతో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ బొమ్మలు అమ్ముకుంటూ బొమ్మల దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు చిరు వ్యాపారులకు అన్యాయం జరగకుండా ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు..అభివృద్ధి వల్ల నష్టపోతున్న చిరు వ్యాపారం లెక్క తీసుకొని వారికి ప్రత్యేకంగా ఒక కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని కోరారు..అదేవిధంగా నష్టపోతున్నటువంటి నివాస ప్రజలకు నష్టపరిహారం పాటు వారు కోరుకున్న దగ్గర ఇంటి స్థలం కేటాయించాలని కోరారు..అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వివిధ కాలనీల సమస్యలపై గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రాహుల్ కి వినతి పత్రం అందించారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉడతా రమేష్ గుంజా ఏడుకొండలు.బత్తుల నరసింహులు. నోముల రామిరెడ్డి. గోసుల శ్రీనివాస్ .అయినాల రామకృష్ణ .యువరాజ్ బాబు .లక్ష్మణ్ రెడ్డి. బాడిస నాగరాజు తెల్లం రాణి .పూజల లక్ష్మి. స్రవంతి తదితరులు పాల్గొన్నారు/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ : గ్రామపంచాయతీ కార్యాలయంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం రామాలయం అభివృద్ధి జరిగితే భద్రాచలం వాస్తవిలుగా బిఆర్ఎస్ పార్టీగా స్వాగతిస్తామని..కానీ అభివృద్ధి పేరుతో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ బొమ్మలు అమ్ముకుంటూ బొమ్మల దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు చిరు వ్యాపారులకు అన్యాయం జరగకుండా ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు..అభివృద్ధి వల్ల నష్టపోతున్న చిరు వ్యాపారం లెక్క తీసుకొని వారికి ప్రత్యేకంగా ఒక కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని కోరారు..అదేవిధంగా నష్టపోతున్నటువంటి నివాస ప్రజలకు నష్టపరిహారం పాటు వారు కోరుకున్న దగ్గర ఇంటి స్థలం కేటాయించాలని కోరారు..అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వివిధ కాలనీల సమస్యలపై గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రాహుల్ కి వినతి పత్రం అందించారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉడతా రమేష్ గుంజా ఏడుకొండలు.బత్తుల నరసింహులు. నోముల రామిరెడ్డి. గోసుల శ్రీనివాస్ .అయినాల రామకృష్ణ .యువరాజ్ బాబు .లక్ష్మణ్ రెడ్డి. బాడిస నాగరాజు తెల్లం రాణి .పూజల లక్ష్మి. స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసిన భద్రాచలం గిరిజన గురుకుల బాలిక

అండర్ -18 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ తేజ




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ : గిరిజన గురుకుల బాలికలు చదువులోనే కాదు ఆటల్లో కూడా అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్ లో గత రెండు రోజులుగా జరుగుతున్న 35వ సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో హెచ్ఈసీ గ్రూప్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి.శ్రీతేజ 4,663 పాయింట్స్ తో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది 100 మీటర్స్ హార్డిల్, హైజంప్,షాట్ పుట్, 200 మీటర్స్ రన్, లాంగ్ జంప్, జావలిన్ త్రో,1 కిలోమీటర్ తదితర 7 ఈవెంట్స్ లో ఈ విద్యార్థిని రాణించి గోల్డ్ మెడల్ సాధించటం విశేషం. ఈ విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి, స్టాఫ్ అభినందించారు. భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ , ఆర్.సి.ఓ శ్రీ కె నాగార్జున రావు, గిరిజన గురుకుల సొసైటీ అధికారుల పర్యవేక్షణ, ప్రోత్సాహం, కళాశాల పిడి పిఈటిల తర్ఫీదుతో తమ గిరిజన గురుకులం బాలికలు క్రీడల్లో రాణించటం సంతోషకరంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా శ్రీ తేజ క్రీడల్లో రాణించాలని ప్రిన్సిపాల్, స్టాఫ్ ఆకాంక్షించారు.

# డ్రగ్స్ మాదకద్రవ్యాలు సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం




ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 19(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల గ్రామము లో రామగుండం పోలీస్ కళాబృందం వారిచే రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాలతో

స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు సైబర్ నేరాలు మూఢనమ్మకాలపై పోలీస్ కళాబృందం వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై అశోక్ రెడ్డి ఈ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో గాని కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మైనర్ బాలికల పై లైంగిక వేదింపులకు పాల్పడితే. ప్రొటెక్షన్ ఆఫ్. చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ ఆఫన్స్ యాక్టు ప్రకారం భారీ శిక్షలు పడుతాయి అని,పోక్స్ చట్టం ప్రకారం శిక్షలు కటినంగా ఉంటాయి జీవిత కాల శిక్ష మరియు ఉరి శిక్ష పడుతుంది అని అదే విధంగా మహిళల పై లైంగిక వేదింపులకు పాల్పడితే కనీసం పది సంవత్సరాలు, గరిష్టంగా జీవిత కాల శిక్ష, ఉరి శిక్ష పడుతుంది అని అన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎల్లప్పుడూ నేరస్థల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని పిల్లలను స్కూలుకు తీసుకెళ్లేటప్పుడు మరియు తీసుకొని వచ్చేటప్పుడు తప్పకుండా తల్లిదండ్రులు లేదా ఇంటి పెద్ద వారు జాగ్రత్త వహించాలి అని ఎవరైనా తమ పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన మరియు చూసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేసినారు అంతేకాక తమ తమ గ్రామాలలో గంజాయి సేవించే వారి వివరాలను మరియు మద్యం తాగి రోడ్ల మీదికి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలగజేయు ఆకతాయిల గురించిన సమాచారం పోలీసులకు ఇవ్వవలసిందిగా అట్టి సమాచారము ఇచ్చిన వ్యక్తుల పేర్లను కోపంగా ఉంచడం జరుగుతుందని అన్న ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుధాకర్ పోలీస్ సిబ్బంది మరియు పోలీస్ కళాబృందం పాల్గొన్నారు

# ఐద్వా రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి




ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీత లక్ష్మి పిలుపునిచ్చారు

భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఈ నెల 21,22,23,తేదీలలో కొత్తగూడెం లో ఐద్వా 4 వ రాష్ట్ర మహాసభ జరుగుతుంది.21 వ తేదీన ఐద్వా రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని భద్రాచలం ఐద్వా పట్టణ కమిటీ సమావేశంలో పట్టణ అధ్యక్షురాలు సున్నం గంగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి.సీత లక్ష్మి మాట్లాడుతూ భద్రాచలంలో అన్ని వార్డులో పోస్టల్ అతికించి ,జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి,ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు.భద్రాచలం నుంచి 500 మహిళలను బహిరంగ సభకు అన్ని ఏరియాల నుంచి సమీకరించాలని అలానే కొత్తగూడెం పట్టణం లో జరిగే ఐద్వా రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా నాయకులు నాదెళ్ల లీలావతి,జి జీవన జ్యోతి, ఏ సక్కుబాయి, జి రాధా,మచ్చ రమ, వై పూర్ణిమ,ఎం సుబ్బ లక్ష్మి,ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను దశలవారిగా పరిష్కరిస్తాం - ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులను దశలవారి గా పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో 4, 5, 6, 7, 16, 17, 18 వ వార్డులలో రూ.8.10 కోట్లతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని దశలవారిగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీదిదీపాలు, డ్రైనేజీ, పారి శుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కౌన్సిలర్లు దుర్గేష్ యాదవ్, శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, జి.అరుణ జ్యోతి, కే.లక్ష్మీ ప్రవళిక కిరణ్, గున్నాల అమరేందర్ రెడ్డి, జి.వెంకటేశ్ యాదవ్, కోటిగారి ఉషా రాణి, కుతాటి నరేష్, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి, డీఈ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కిరణ్, జల్లి వెంకటేష్, కైరం కొండా వినోద్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నాల్గవ, ఐదవ వార్డులలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నామని వివరించారు. అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు జీ.శివారెడ్డి, దుర్గేష్ యాదవ్, అమరేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, డీఈ నరేష్, పార్టీ నాయకులు అశోక్ యాదవ్, దుడ్డు కిరణ్, చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.యాదగిరి, ఆర్. విశ్వనాథ్, గణేష్ రెడ్డి, రాము యాదవ్, బాబు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అరుణ్ కుమార్ త్యాగిపై దాడి...



అక్షరంన్యూస్: జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్ లో తన ఇంటివద్దనుండి ఉదయం తొమ్మిది గంటల సమయంలో కారులో బయటకు వెళ్తుండగా మేస్త్రి బాలరాజు అతని కూతురు మరో నలుగురు మహిళలతో కలిసి కారునును అడ్డగించి రాళ్ళతో విచక్షణా రహితంగా దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.దాడిలో కారు అద్దాలు ధ్వంసం కాగా, త్యాగి చేతిపై ఒంటిపై బలమైన గాయాలు అయ్యాయి. అంతటితో ఆగకుండా అతని మెడలోని రెండుతులాల రుద్రాక్ష పొదిగి ఉన్న బంగారు చైన్ ను, ఎనభై వేల రూపాయల విలువైన శామ్సంగ్ మొబైల్ పోన్, క్రెడిట్ కార్డును లాక్కున్నారు.బాధితుడు 100 కు కాల్ చేసి పిర్యాదు చేయగా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితున్ని రక్షించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాధితుడు అరుణ్ కుమార్ త్యాగి మీడియాతో మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో నాపై ఈ దాడి జరిగిందని, దీని వెనకాల ల్యాండ్ గ్రాబర్ నారాయణ హస్తముందని అన్నారు. నాపై దాడి చేసిన మహిళలు జవహర్ నగర్ లో ఎక్కడ ప్రభుత్వ భూములు కబ్జా జరిగినా, అక్రమ నిర్మాణాలు వెలసినా ఒక పథకం ప్రకారం అక్కడ తిష్ట వేసి వార్తలు రాసే విలేకరులను టార్గెట్ చేస్తూ వారిపై దాడులు చేయడం, ఎస్ సి, ఎస్టీ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేయడం అలవాటుగా మారిందని అన్నారు. దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులను భూమాఫియాను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారే.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 18/అక్షరం న్యూస్ :-

తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం హైదరాబాదు నందు మంత్రి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. శాసనసభ్యులు జారే ఆదినారాయణ నియోజకవర్గ పరిధిలోని బీటీ, అంతర్గత రోడ్ల పరిస్థితి ఆయనకు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 51 కోట్ల నిధులను మంజూరు చేయవలసిందిగా ఆయనకు వినతిపత్రాన్ని మంత్రి కి అందించినట్లు ఈ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించినట్లు ఆయన ఓ ప్రకటన లో రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మాత్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లుగా ఎమ్మెల్యే జారే తెలిపారు.

## కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ గా.. రామిడి తిరుపతి రెడ్డి



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 18 అక్షరం న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ పరంగా జనరల్ స్థానం రాగ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మీర్జంపేట గ్రామానికి చెందిన రామిడి తిరుపతి రెడ్డిని నియమించడం జరిగింది. రామిడి తిరుపతిరెడ్డి ఎమ్మెల్యే విజయ రమణారావుకు అత్యంత సన్నితుడుగా ఉంటూ గతంలో టిడిపిలో విజయ రమణారావు వెంట ఉండి ఆయనకు వెన్ను దన్నుగా ఉంటూ పార్టీకి అనేక సేవలు చేసి ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో విజయ రమణారావు గెలుపు కోరుకు తీవ్రంగా క్షమించారు. కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు చేస్తూ ఉండడంతో ఆయనకు పదవి తగ్గిందని పలువురు అభినందిస్తున్నారు.

## ప్రమాదపు అంచున మందలపల్లి బస్టాండ్

భయం గుప్పెట్లో ప్రయాణికులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ :-

దమ్మపేట మండల పరిధిలోని మందలపల్లి బస్టాండ్ అత్యంత ప్రమాదకరంగా మారిందని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. జాతీయ రహదారి హైవే నెంబర్ 9 రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించినటువంటి అధిక సంఖ్యలో ప్రయాణికులు వస్తూపోతూ ఉంటారు. అత్యధిక స్థాయిలో ప్రయాణికులు బస్టాండ్ నందు బస్సులు కోసం ఎదురు చూస్తూ ఉంటారు. అంతటి రద్దీ గల బస్టాండు అత్యంత ప్రమాదకరంగా మారింది. కూర్చున్నటువంటి ప్రయాణికుడు ఒక్కసారి తలపైకెత్తి చూస్తే భయానికి గురికాక తప్పదు. ప్రభుత్వాలు మారుతున్న, సంవత్సరాలు గడుస్తున్నా బస్టాండ్ ఇంత దయనీయ పరిస్థితిలో ఉండటం పట్ల ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే ఒకలాగా, వేసవికాలం వస్తే మరోలాగా ఉండడం కనీస సౌకర్యాలు లేకపోవడం పట్ల ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమవుతుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సాహంతో మొట్టమొదటి అభయమిచ్చిన వాగ్దానం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళతోపాటు పసిపిల్లలు, మగవారు నిత్యం వందల సంఖ్యలో తమప్రయాణం సాగిస్తుంటారు. కానీ బస్టాండ్ పరిస్థితి చూసి భయపడే పరిస్థితి నెలకొందని ప్రయాణికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ పరిధిలోని మరుగుదొడ్లకుకనీసం తలుపులు కూడా లేకపోవడం, రాత్రి వేళలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, తాగునీటి పరిస్థితి కూడా లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ బస్టాండ్ పట్ల దృష్టి సారించి పైకప్పు భాగంలో పడిపోతున్న పెచ్చుకలను సరి చేయించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడవలసిందిగా కోరుకుంటున్నారు.

## బ్యాలెట్ బాక్సులతో మూతపడి ఉన్న భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవడం హర్షణీయం

- కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 18/ అక్షరం న్యూస్ : గత నాలుగున్నర సంవత్సరాలుగా బ్యాలెట్ బాక్స్ లతో మూతపడి ఉన్న భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవడం సంతోషంగా ఉందని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఎమ్మెల్యే చేతుల మీద నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ మేరకు శాసన సభా స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, జిల్లా కలెక్టర్, కమిషనర్, డిఈ, ఏఈ, మేనేజర్, నూతన చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు, మాజీ చైర్మన్ రేఖా యాదగిరి, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్, కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కిరణ్, కౌన్సిలర్లు, మాజీ వార్డు సభ్యులు, యువ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి నాణ్యత పరీక్షలు పక్కాగా నిర్వహించాలి



...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మిషన్ భగీరథ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-18 అక్షరం న్యూస్‌బీ

ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యత పరీక్షలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ డివిజన్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ సబ్ డివిజన్ కార్యాలయాలను సైతం కలెక్టర్ తనిఖీ చేశారు. మిషన్ భగీరథ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి నాణ్యతను పరీక్షించే జిల్లా లాబరేటరీ పరిశీలించిన కలెక్టర్ నీటి నాణ్యత పరీక్షల రికార్డులను చెక్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నాణ్యత పరీక్షలు పక్కాగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి అంశంలో ఎటువంటి అలసత్వం వహించకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో పేదవాడి సొంత ఇంటి కల త్వరలో నెరవేర నుంది ... కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్:-

కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో అత్యధిక ప్రాధాన్యమైనది ఇందిరమ్మ ఇల్లు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కమిటీలు ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమైన విషయమని, ఈ కమిటీల ద్వారా ఖచ్చితమైన పేదవాడికి లబ్ధి చేకూరుతుందని ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఆశల పల్లకిలో ఊగించిందే తప్ప ఏ నిరుపేదకు కూడా ఇల్లు అమర్చలేకపోయిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిరుపేదల పట్ల స్పష్టత కలిగినటువంటి అభిప్రాయంతో ఉన్నారని త్వరలో పేద వాడి ఇంటి కల నెరవేరుతుందని దమ్మపేట మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## మండలానికి నలు దిక్కుల రోడ్డు సౌకర్యాలు కల్పించండి

కృష్ణమాచార ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 19(అక్షరం న్యూస్)

ఓదెల మండలం ఓదెల గ్రామంలో కనిస మౌళిక సదుపాయల కల్పించి ప్రభుత్వ భూములు శాశ్వత భవనాలు నిర్మించాలని కృష్ణమాచారి అన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూఓదెల లో కోర్టు, సర్కిల్ పోలెస్ స్టేషన్, సబ్ పోస్టాఫీసు లను ప్రభూత్వ భూమి సర్వే నెంబర్ : 1034,1035 ఈ నంబర్లలలో దాదాపు తొమ్మిది ఎకరాల 10 గుంటలు ప్రభుత్వ భూమిలో భవనాలను శాశ్వత భవనాలు నిర్మించాలని

రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనిఓదెల గ్రామం నుండి వయా కొలనూర్ పెద్దపల్లి జిల్లాకు డబల్ రోడ్డు నిర్మాణమైన కొంత దూరం. ఓదెల మామిడి చెట్ల దగ్గర, సుమారు 300 మీటర్ల రోడ్డు నిర్మాణం రాలేదని దాన్ని త్వరగాతిన పూర్తి చేయాలని తారక రామకాలని ఎల్సి 32 రైల్వేగేట్ నుండి కొమిరె ఎక్సెరోడ్డు వరకు తారురోడ్డు నిర్మాణం చేపట్టాలని . కొత్తపల్లి దస్తగిరి పల్లి, మద్యలో పాత బ్రిడ్జి వుంది. దాని ప్లేస్ కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయగలరు, కోల నూర్ రైతువేదిక దగ్గర ఉన్న ఓర్రె పైన కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయాలి అన్నారు అదేవిధంగా

ఓదెలలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీబ్రమరాంబ సమేత మల్లిఖర్చున దేవస్థానం కు భక్తులు వివిధరాష్ట్రలనుండి ప్రాంతాల నుండి వస్తారు. రవాణా సౌకర్యం మరియు పరచడం కోసం రైల్వే స్టేషన్ లో వసతులు ఏర్పాటు చేసి పలు రైలు ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలని ఓదెలలో 10 వేల జనాభా అదేవిధంగా. ఓదెల నుండి కనగర్తి రోడ్డు వెడల్పు చేయాలని. ఓదెల నుండి మడక ఓదెల నుండి పెగడ పల్లి వరకు మండల కేంద్ర స్థాయిలో రోడ్లు వెడల్పు చేయగలర -ని . రోడ్లకు అడ్డంగావున్నా కరెంటు స్తంభాలను తోలగించగలరని, గత ఎన్నో సంవత్సరా లుగా రోడ్లు మార్కికింగ్ ఇచ్చి అదికారులు, పాలకవర్గం ఓదిలిపెట్టారు. గతంలో లెక్టరు కి తేది: 13.03.2023 దరఖాస్తు ఇచ్చినాము ఎలాంటి అభివృద్ది జరగలేదని దేవస్థానా భక్తులు, టీచర్లు ఉద్యోగస్తులు రోడ్లు వెడల్పు లేక బస్సులు రాక ఇబ్బందులకు గురవుతున్నారని. ఓదెలలో బస్టాండ్ కు రోడ్లు వెడలు చేసి బస్ స్టాండ్ నుండి కొమిరె ఎల్లన్మగుడి వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని అదేవిధంగా జిల్లాలోని అతిపెద్ద దేవస్థానమైన మల్లికార్జున స్వామి భక్తులకు మంచి రవాణా సౌకర్యం కలిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో పేదవాడి సొంత ఇంటి కల త్వరలో నెరవేర నుంది ... కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్:-

కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో అత్యధిక ప్రాధాన్యమైనది ఇందిరమ్మ ఇల్లు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కమిటీలు ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమైన విషయమని, ఈ కమిటీల ద్వారా ఖచ్చితమైన పేదవాడికి లబ్ధి చేకూరుతుందని ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఆశల పల్లకిలో ఊగించిందే తప్ప ఏ నిరుపేదకు కూడా ఇల్లు అమర్చలేకపోయిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిరుపేదల పట్ల స్పష్టత కలిగినటువంటి అభిప్రాయంతో ఉన్నారని త్వరలో పేద వాడి ఇంటి కల నెరవేరుతుందని దమ్మపేట మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## ఎవ్వరు లేరు అనే భావన వద్దు.. జిల్లా యంత్రాంగం మీ వెంట ఉంది...జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



బాల సదనం బి.టెక్ విద్యార్థినికి ల్యాప్ టాప్ అందించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

మనకు ఎవ్వరు లేరు, మనకు ఎవరు తోడ్పాటు ఇవ్వరు అనే భావన మనస్సు నుండి తీసివేయాలని, జిల్లా యంత్రాంగం మీ వెంట ఉందని, అన్ని విధాల తోడ్పాటు నిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక బాల సదనం సందర్శించి, సత్తుపల్లి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కె. కావ్య కు ల్యాప్ టాప్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, ఏకాగ్రతతో చదివి, లక్ష్య సాధన చేయాలని, చదువొక్కటే సమాజంలో ఉన్నత స్థానంలో నిలుపుతుందని అన్నారు. బాల సదనంలోని పిల్లలంతా గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు జిల్లా యంత్రాంగం అందజేస్తుందని తెలిపారు.బాలసదనం లో సదుపాయాలు, సమస్యల గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ ప్రదేశం అంతా లెవల్ చేసి, పిల్లలకు జారుడు బండ, బ్యాడ్మింటన్ కోర్ట్ ఏర్పాటుచేయాలని, మైనర్ మరమ్మతులు వెంటనే చేపట్టి, పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. చారిత్రాత్మక ప్రదేశాలు, చరిత్రకలిగిన, విజ్ఞాన, పరిశోధకమైన ప్రాంతాలు, ఆహ్లాదకరమైన విహరయాత్రలకు ప్రణాళిక చేసి, వచ్చే జనవరిలో పిల్లలను తీసుకునివెళ్లే కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలి.....జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రభుత్వ విద్యా వ్యవస్థ పూర్వ వైభవం సాధించాలి..**

**విద్యతోనే సమాజంలో అసమానతలు తగ్గుతాయి..**

**విద్యార్థుల జీవితాలు బాగు చేయడంలోనే మన విజయం ఉంటుంది..**

**జిల్లాలో డిఎస్సి-2024 ద్వారా నియమించబడిన ఉపాధ్యాయులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్..**



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

జిల్లాలో డిఎస్సి-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి కొన్ని శతాబ్దాల క్రితం విద్య కొన్ని వర్గాల వారికి మాత్రమే పరిమితంగా ఉండేదని, తరువాత బ్రిటిష్ కాలంలో వారికి అవసరమైన రకంగా మన విద్యా వ్యవస్థను మార్చడం జరిగిందని అన్నారు.

స్వాతంత్ర్యం తరువాత ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ఆ కాలంలో ప్రైవేటు విద్యకు ఆస్కారం లేదని, గ్రామాలలో ఉపాధ్యాయుడు అంటే దేవుడితో సమానంగా చూశారని, ఏ సమస్య ఉన్నా ఉపాధ్యాయులు పరిష్కరించేందుకు ప్రయత్నించారని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మా, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు. విద్యలో ప్రైవేటీకరణ రావడంతో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత తగ్గుతూ వస్తుందని, దీనికి ముఖ్య కారణం మనం సాధించిన ఫలితాలను ప్రచారం చేసుకోకపోవడం, ప్రభుత్వ పాఠశాలలపై జరిగిన తప్పుడు ప్రచారాలు మాత్రమేనని అన్నారు. మన దేశంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి దీపం లాంటివారని, అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. డీఎస్సీ పరీక్షలలో విజయం సాధించి మంచి నాణ్యత కలిగిన ఉపాధ్యాయులు నేడు ఎంపిక కావడం జరిగిందని, ఇది ఉపాధ్యాయులకు మొదటి అడుగు మాత్రమేనని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తున్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత, వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌళిక వసతులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.

రానున్న 30 సంవత్సరాల జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహనాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ తెలిపారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుంబాలు బాగుపడతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు.అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయవంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవేత్తల ఎదుగుదలకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడేనని, ఇది మీరంతా గుర్తుంచుకోవాలని అన్నారు. మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థ్యం ముందుగా పరీక్షించి దానినీ పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఉపాధ్యాయులు వర్క్ లైఫ్ బ్యాలెన్స్ చేయాలని, అర్హత ఉన్న సెలవులను పూర్తిగా వినియోగించుకోవచ్చని, అంతకు మించి సెలవులు పెట్టవద్దని అన్నారు. ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని అన్నారు.

విధుల నిర్వహణలో ఉపాధ్యాయులకు అనేక రకాల ఒత్తిడులు రావచ్చని, పిల్లల కోసం మనం ఉద్యోగం చేస్తున్నామని అంశాన్ని ఎప్పుడూ మర్చిపోవద్దని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు. రాబోయే సమాజానికి గట్టి పునాది వేసే బృహత్తర బాధ్యత మీపై ఉందని ఇది ఎప్పటికీ మరువవద్దని అన్నారు. లితన చిన్నతనంలో 7వ తరగతి వరకు బ్యాక్ బెంచ్ స్టూడెంట్ గా ఉన్నానని, అప్పుడు విజయలక్ష్మి టీచర్ పెట్టిన శ్రద్ధ కారణంగా తాను నేడు కలెక్టర్ గా ఉన్నానని కలెక్టర్ తెలిపారు.లి ఉపాధ్యాయులు బ్యాక్ బెంచ్ స్టూడెంట్ పై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోరారు. పేరెంట్స్ తో జవాబుదారీతనంగా పని చేయాలని అన్నారు.

లిజెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా మాట్లాడుతూ,లి డీఎస్సీ పరీక్షలను విజయవంతంగా రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమాజంలో టీచర్ చాలా ఉన్నతమైన వృత్తి, టీచర్ల కారణంగానే మనమంతా నేడు ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. విద్యార్థుల జీవితాలను మెరుగుపరచడం కోసం ఉపాధ్యాయులు చేసే పనులు గొప్ప ఫలితాలు సాధిస్తాయని, మన దగ్గర చదివే పిల్లలను సొంత పిల్లలుగా భావించాలని అన్నారు. మంచి మానవులుగా, భారత దేశ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు.

లిజిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ,లి మన జిల్లాలో ప్రభుత్వం 516 మందిని డిఎస్సి-2024 ద్వారా ఎంపిక చేసి, ఉత్తర్వులు జారీచేసిందని, ఇందులో 481 మంది నూతనంగా ఉపాధ్యాయులుగా చేరడం జరిగిందని అన్నారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని విద్యార్థులకు మెరుగైన జీవితం అందించడంలో ఈ ఉపాధ్యాయులు ఎంతో తోడ్పాటు అందించాలని కోరారు.

సోమవరం గ్రామానికి చెందిన ఇందిర అనే ఉపాద్యాయురాలు మాట్లాడుతూ,లి తాను చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని, సమాజంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ నేడు ఉపాధ్యాయురాలి గా ఎంపిక కావడం సంతోషంగా ఉందని, గోపాలపురంలో పోస్టింగ్ వచ్చిందని, ఇక నుంచి గోపాలపురం పాఠశాలలో టీచర్ గా పేరు సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు. నూతనంగా విధులలో చేరిన ఉపాద్యాయులు ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, ప్రధానోపాధ్యాయులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి.....జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన**

**చర్యలపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ నిర్వహించిన...**

**వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో గ్రూప్స్ పరీక్షలను పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ డా. ఎం. మహేందర్ రెడ్డి, గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమీషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్షా ప్రశ్నా పత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, 68 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని, మిగతా కేంద్రాలను తనిఖీ చేసి అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయో లేవో పరిశీలించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. గ్రూప్స్ పరీక్షకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అనంతరం గ్రూప్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజ్జమ్మిల్ ఖాన్ కు సంబంధిత అధికారులు వివరించగా, నవంబర్ 17 ఉదయం, మధ్యాహ్నం, నవంబర్ 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 28 వేల 468 అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్షలకు హాజరవుతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ నోడల్ అధికారిగా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విజయ ఇంజనీరింగ్ కాలేజ్, ఖమ్మం ప్రిన్సిపాల్, ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కాలేజ్ ఖమ్మం ప్రిన్సిపాల్ లను రీజనల్ కోఆర్డినేటర్లు గా నియమించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డిఆర్వో రాజేశ్వరి, ఏసీపీ రమణ మూర్తి, ఏటివో విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టిపిసి అధికారులకు భూ నిర్వాసితుల విజ్ఞప్తి

జ్యోతి నగర్ అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి లో ఎన్నో సంవత్సరాలు అహర్నిశలు కష్టపడి పనిచేసే. ఉద్యోగ విరమణ పొంది గృహము లేక చాలామంది ఇబ్బంది పడుతున్న కార్మికులు ఉద్యోగులకు అధికారులకు టౌన్షిప్ లో ఖాళీగా ఉన్న క్వార్టర్లు కేటాయించాలని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు కోరుతున్నారు. తమ కష్టాలను చూసి టౌన్షిప్ లో ఎన్నో క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయి గనుక రిటైర్ అయిన ఉద్యోగులకు మేనేజ్మెంట్ వారు రిటైర్ అయిన ఉద్యోగులకు క్వాటరు అలాట్ చేయాలని వారిపై దయ తలచి వారి ఆరోగ్యాలు వారి కుటుంబ సభ్యుల మంచి చెడులు ఆలోచించి అధికారులు మంచి మనసుతో నిర్ణయము తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉద్యోగుల పరిస్థితిని గ్రహించి మీరు సూచించిన క్వార్టర్ లో ఉండడానికి ప్రతి రిటైర్ అయిన ఉద్యోగి ఉండడానికి సుముఖంగా ఉన్నారు దానికి మీరు తప్పకుండా న్యాయం చేస్తారని చేయాలని ఆశిస్తున్నాము. లేనియెడల కేంద్ర ప్రభుత్వంతో సంబంధిత మంత్రులతో లేఖల ద్వారా గాని వారి ద్వారా సమావేశం ఏర్పాటుచేసిన రిటైర్ అయిన ఉద్యోగులకు న్యాయం జరగాలని క్వార్టర్ తప్పకుండా ఇవ్వాలని ప్రాధేయపడతాం లేదా మీరే మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాం అంటూ ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఆధునిక నైపుణ్య కేంద్రాల్లో సీట్ల భర్తీకి చర్యలు చేపట్టాలి..




రాష్ట్ర కార్మిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్

ఆధునిక నైపుణ్య కేంద్రాల్లో సీట్ల భర్తీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన కార్మిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

మారుతున్న కాలానుగుణంగా ప్రస్తుత ఉద్యోగ అవసరాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐ లను ఆధునిక నైపుణ్య కేంద్రాలుగా (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్) తీర్చిదిద్దాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా ఐటీఐలలో క్రొత్త ట్రేడ్లు అందుబాటులోకి తెస్తున్నట్లు, వీటిలో సీట్ల భర్తీకి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర కార్మిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కార్మిక శాఖ ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో సీట్ల భర్తీపై సమీక్ష చేసి సూచనలు చేశారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు. ప్రస్తుత ప్రపంచంలో పోటీకి నిలబడి, ఉపాధిపొందాలంటే నైపుణ్యం ఎంతో అవసరమని ప్రిన్సిపల్ కార్యదర్శి అన్నారు. యువతలో అవగాహన కల్పించి, ట్రేడ్లపై, ట్రేడ్ల ద్వారా కలిగే ఉపాధి అవకాశాలపై విస్తృత ప్రచారం కల్పించి, సీట్ల భర్తీకి కార్యాచరణ చేయాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలోని ఐటీఐ లలో 6 ట్రేడ్లకు సంబంధించి 172 సీట్లు ఉండగా, ఇప్పటికి 60 సీట్లు భర్తీ అయ్యాయని, మిగతా సీట్ల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కార్మిక సహాయ కమీషనర్ కృష్ణవేణి, సహాయ కార్మిక అధికారులు వెంగమ్మ, రమేష్, చందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ డెయిరీ ప్రాజెక్టును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 18( అక్షరంన్యూస్)

జిల్లాలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శు క్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా డైరీపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. మధిర అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేసుకొని దసరా పండుగ నాడు ఎర్రుపాలెం మండలంలో ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా పాల శీతలీకరణ యూనిట్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా డైరీ, ఎర్రుపాలెం మండల మహిళా సమాఖ్య గ్రామంలో పాలు సేకరించి విజయ డైరీ కి తరలించడం జరుగుతుందని, వీరికి సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయడం జరుగుతుందని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో పాల ఉత్పత్తి పెంచే దిశగా గేదె, గడ్డి షెడ్డు ఉన్న పాడి రైతులకు పాడి పశువులు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మధిర అసెంబ్లీ పరిధిలోని ఐదు మండలాల్లో ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు సర్వే నిర్వహించి పాడి రైతులను గుర్తించారని, వీరికి పశువులు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ లోపు పాడి రైతులకు పశువులు పంపిణీ ప్రక్రియ పూర్తి కావాలని, పాల ఉత్పత్తిని అంచనా వేస్తూ దానికి తగిన విధంగా పాల సేకరణ కేంద్రాలు, ఇతర సదుపాయాల కల్పనకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో పాల ఉత్పత్తి అధికంగా ఉన్న గ్రామాలలో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇక్కడి నుంచి బి.ఎం.సి పాల తరలింపు రూట్ లను గుర్తించాలని అన్నారు. పాల ఉత్పత్తికి అనుగుణంగా పాల శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధి హామీ పథకం క్రింద పాల సేకరణ కేంద్రాలకు, పాల శీతలీకరణ కేంద్రాలకు అప్రోచ్ రోడ్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. 48 గంటల్లో చెల్లింపులు చేస్తే మన దగ్గరే అధికంగా పాడి రైతులు పాలు పోసే అవకాశం ఉంటుందని, దీనికి తగిన విధంగా పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో 5, 6 గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఉండాలని, ప్రభుత్వ స్థలాల్లో వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. విజయా డైరీ గవర్నింగ్ బాడీ పనితీరును పరిశీలించి అదేవిధంగా ఇందిరా మహిళా డైరీ గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణుమనోహర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. మొహమ్మద్ నూరుద్దిన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని నిజాయితీతో పని చేయాలి..

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు...

పెండింగ్ రెవెన్యూ అంశాలపై తహసిల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

ప్రభుత్వంలో పని చేస్తున్నప్పుడు మన విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, మనం చేసే పని వల్ల ప్రజల సమస్యలు దూరమవుతాయని, ఆ దృక్పథం మనలో నిరంతరం ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పెండింగ్ రెవెన్యూ అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మండల తహసీల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.

పెండింగ్ ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు, పెండింగ్ మీ సేవా దరఖాస్తులు, ధరణి దరఖాస్తులు, పెండింగ్ మ్యూటేషన్, ప్రభుత్వ స్థలాలు, కోర్టు కేసులు, మొదలగు అంశాలపై కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని, పలుమార్లు చెప్పినప్పటికీ దరఖాస్తులు పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో తహసిల్దార్ లు అలసత్వం వహించడం పలుమార్లు గమనించామని, ఇదే ధోరణి కొనసాగితే ఖమ్మం జిల్లాలో పని చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఖమ్మం రూరల్ మినహా మిగిలిన మండలాల తహసిల్దార్లు, వరదల నేపథ్యంలో సర్టిఫికెట్లు కోల్పోయిన వారికి జారీ చేయడంలో ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిసిందని అన్నారు. ప్రజల పట్ల మానవతా కోణం లేకుండా పని చేయడం దారుణమని అన్నారు. మనం ప్రజల కోసం మాత్రమే ఉన్నామని, ప్రజల కంటే మేం గొప్ప అనే భావన ఉంటే వెంటనే దానిని తొలగించుకోవాలని అన్నారు.

ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిజాయితీతో పని చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, మండలంలో అధికంగా పెండింగ్ ఉన్న గ్రామాలకు ముందుగా రెవెన్యూ ఇన్స్పెక్టర్లను పంపి వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ప్రణాళిక ప్రకారం పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నెలల తరబడి పెండింగ్ దరఖాస్తులు ఒకే రోజులో పరిష్కరిద్దాం అనుకునే దృక్పథం మారాలని, ఏ రోజు పని ఆ రోజు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ధరణి సంబంధించి పెండింగ్ దరఖాస్తులు, ఎందుకు పెండింగ్ ఉన్నాయో కారణాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. బల్క్ సమస్యలు ఉంటే ముందుగా వాటిని పరిష్కరించాలని అన్నారు. మండలాల నుంచి ప్రజల ద్వారా రెవెన్యూ శాఖ, తహసిల్దార్ పని తీరుపై మంచి స్పందన లేదని అన్నారు. నిజాయితీతో పనిచేసే ఉద్దేశం ఉంటేనే ఖమ్మంలో పని చేయాలని, అవకతవకలకు పాల్పడాలనే ఆలోచన వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏ. ఓ. అరుణ, తహసిల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుస్స దశరథం, సిద్ధంశెట్టి వేణులకు ఘన సత్కారం...!



రాజన్న సిరిసిల్ల/వేములవాడ, అక్టోబర్ – 18 (అక్షరం న్యూస్):

వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో

రాజన్న జిల్లా సిరిసిల్ల అధ్యక్షులు బుస దశరథం, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా సిద్ధంశెట్టి వేణుల ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ, బుస్స దశరథం, సిద్ధం శెట్టి వేణులను అభ్యుదయ సంఘం వారు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బుస్స దశరథం, సిద్ధంశెట్టి వేణు లు ఎన్నిక హర్షణీయమని, ఆర్యవైశ్య సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తూ, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్య పరుస్తూ ప్రత్యేక గుర్తింపు తేవాలని కోరారు. తదనంతరం నూతన అధ్యక్షులు బుస్స దశరథం, సిద్ధం శెట్టిలు మాట్లాడుతూ తమను ఆహ్వానించి, సత్కరించిన ఎస్ఆర్ఆర్ ఆర్యవైశ్య వాసవి అభ్యుదయ సంఘం సభ్యులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో ఆర్యవైశ్య సంఘం జిల్లా, పట్టణాధ్యక్షులుగా గెలిపించిన ఆర్యవైశ్య కుల బాంధవులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తామని, ఏమైనా సమస్యలు ఉంటే మాదృష్టికి తీసుకురావాలని, పరిష్కరిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో

అధ్యక్షుడు బచ్చు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కొత్త అనిల్ కుమార్, కోశాధికారి చేపూరి సత్తయ్య, గౌరవ అధ్యక్షులు చీకటి నాగరాజు, సామ వీర రమణయ్య, మరియు ఆర్యవైశ్య వాడకట్టు సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## మన్యంలో మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి



జిల్లా ఎస్పీ డా.శబరీష్.

ములుగు జిల్లా ప్రతినిధి/అక్టోబర్ 18/అక్షరం న్యూస్:–

వెంకటాపురం పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరి సర ప్రాంతాలు చత్తీస్ ఘడ్ తో అంతర్రాష్ట్ర సరిహద్దు కలిగి,మావోయిస్టు ప్రభావిత ప్రాంతా ల్లో ఉన్నందున,ప్రజల భద్రతపై చర్యలు తీసు కొని,గంజాయి రవాణా అరికట్టి,మావోయిస్టు కదలికలపై నిఘా పెంచాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం వెంకటా పురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.ముందుగా రిసెప్షన్ లోని రికార్డు లను పరిశీలించి కేసుల నమోదు స్థితిగతులను తెలుసుకున్నారు.పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్,ఆర్టికల్స్ ఆయుధ సామాగ్రిని సిబ్బంది నైపుణ్యాన్ని తనిఖీ చేశారు.ఈ సంద ర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ...ఇసుక లారీలు రోడ్లపై నిలిపితే కేసులు నమోదు చేయా లని అన్నారు. బాధిత వ్యక్తుల నుండి ఫిర్యాదు లను స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదులు అందించాలని అన్నారు.ఎఫ్.ఐ.ఆర్ నమోదు కేసుల దర్యాప్తు నిష్పక్ష పాతంగా నిర్వ హించాలని తెలియజేశారు.పోలీస్ స్టేషన్ ఆవర ణలో నమోదుగాబడని వదిలి వేయబడిన వా హనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు ఉద్యోగం బాధ్యతతో కూడుకున్నదని క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ కుమార్,వెంకటాపురం ఎస్ఐ తిరుపతి రావు,శిక్షణ(ప్రొబె షనరీ)ఎస్సై ఆంజనేయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుల తల్లికి పి.యస్.ఆర్.ట్రస్ట్ పాతిక వేల ఆర్థిక సాయం..

**అభినందనలు తెలిపిన ఏసిపి.రఘు.**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి పట్టణం లోని గుడిపాడులో నివాసముంటున్న నాయకపోడు గిరిజన కుటుంబం రాజిని ప్రసాద్, నాగమణి దంపతుల కుమార్తె రాజిని శివ భార్గవి. నీట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి మెడిసిన్ సీటు పొందినా పేదరికం కారణంగా ఫీజులు కట్టలేని స్థితిలో ఉంది.

ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం పట్టణానికి చెందిన పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పరిశ పుల్లయ్య పాతిక వేల రూపాయలను శుక్రవారం కల్లూరు ఏసిపి.రఘు చేతుల మీదుగా సత్తుపల్లిలో అందచేసారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ తన భార్య జ్ఞాపకార్ధం ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతిభావంతులైన నిరుపేద కుటుంబాల విద్యార్ధులకు సహాయం చేయడం చాలా గొప్పవిషయమని అన్నారు.ఈ సందర్భంగా దాత పుల్లయ్య మాట్లాడుతూ తన కుమార్తెల సహకారంతో గత రెండున్నర ఏళ్ళలో పదకొండు లక్షలు,ఇతరుల సహకారంతో రెండు లక్షలు నిరుపేద విద్యార్ధులకు అందచేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా దాత పుల్లయ్యను అభినందించారు.కార్యక్రమంలో ఎస్.జి.పి.ఏ.టి.జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు వాసిరెడ్డి మధుసూదనరావు, చెన్నారెడ్డి, పూర్ణచంద్రరావు, మధుసూదనరాజు, వెంకటేశ్వరరావు, వైద్య విద్యార్ధిని శివభార్గవి, తల్లిదండ్రులు రాజిని ప్రసాద్,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ...




ఖమ్మం/ వైరా అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ లో తెలంగాణ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించాలని సంబంధిత సమస్యలు గురించి సవివరంగ వివరించి సింగరేణి మండలానికి సింగరేణి నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని సింగరేణి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి మండలంలో గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా రాజీవ్ గాంధీ కెనాల్ (సీతారామ ప్రాజెక్ట్) భూములు ఇచ్చిన రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం త్వరగా ఇప్పించాలని కోరారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని భుజం తట్టినారు త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి పథకాలపై అవగాహన...



ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

బ.్ ( దా చ్ ల ం : నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు పై స్థాయి వరకు చదువుకొని ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.

శుక్రవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి పథకాలపై నిర్వహించిన కౌన్సిలింగ్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని అందుకు ప్రతి ఒక్కరు ఐటీడీఏ భవిత సెల్లు ద్వారా నిర్వహించే వివిధ రకాల వృత్తి శిక్షణలో తర్ఫీదు పొంది శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొంది ఆర్థిక వేసిన పాటు కల్పించుకోవాలని ఆయన అన్నారు. వివిధ కోర్సులలో చేరడానికి కౌన్సిలింగ్కు వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవకాశం కల్పిస్తామని దానిని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని ఆయన అన్నారు. అనంతరం జేడీఎం మాట్లాడుతూ టైలరింగ్ శిక్షణ కు 65 మంది దరఖాస్తు చేసుకున్నారని, మష్రూమ్ కల్టివేషన్ శిక్షణ కు పదిమంది దరఖాస్తు చేసుకున్నారని వీరికి రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఖమ్మం వారి ద్వారా వైటీసీలో 30 రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని, తేనెటీగల పెంపకం శిక్షణకు 23 మంది దరఖాస్తు చేసుకున్నారని, కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం వారిద్వారా భద్రాచలంలో పది రోజులు శిక్షణ అందించడం జరుగుతుందని, బ్యూటీషియన్ శిక్షణ కు 16 మంది, ఎలక్ట్రీషియన్ శిక్షణకు 9 మంది దరఖాస్తు చేసుకున్నారని,ఐటిసి బూర్గంపాడు లో నెలరోజుల పాటు శిక్షణ అందించి శిక్షణానంతరం ప్రైవేటు కంపెనీలలో నెలకు 12,000 నుండి 18 వేల రూపాయల వేతనం వచ్చేలా ప్రైవేటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, మిగతా కోర్సులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి కల్పించుకోవడానికి వెసులుబాటు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, ఐటీసీ సంస్థ నుంచి సయ్యద్ అప్ప, అనూష, ఉప్పల్, భవిత సెల్ సిబ్బంది మణికుమారి, సమ్మయ్య కౌన్సిలింగ్కు వచ్చిన సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ జ్యువలరీ షో ప్రారంభోత్సవంలో రామగుండం ఎమ్మెల్యే



జ్యోతి నగర్ అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

హైదరాబాదులో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ జ్యువెలరీ షో ను శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ప్రారంభించారు. ప్రపంచంలోని వివిధ బంగారు వజ్రాల వ్యాపార సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుమాట్లాడుతూ అన్ని వర్గాలకు అవసరమైన ఆర్నమెంట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. విభిన్న నమూనాలతో సరసమైన రేట్లతో జువెలరీస్ సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వినియోదారులకు అవసరమైన, విభిన్న నమూనాలు సెలెక్ట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.


## రామగుండంలో విజయవంతంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం..!!

జ్యోతి నగర్ అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆద్వర్యంలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో బిజెపి పార్టీ సభ్యులుగా నమోదు చేసుకుంటున్నారు. శుక్రవారంకుందనపల్లి,రామగుండం రైల్వే స్టేషన్, గోధావరిఖని లక్ష్మీ నగర్ చౌరస్తాలో పార్టీ సబ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఊహించని స్పందన లభిస్తుందని,దీనితో రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం తథ్యం అని అన్నారు... "మన ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని దేశీయత, ఆర్థిక స్వావలంబన, ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ట వంటి అంశాల్లో మోదీ గారి నాయకత్వం కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు.. మోదీ గారి పథకాలు దేశంలోని ప్రతి వ్యక్తికి మేలు చేస్తాయని, అందుకే ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీ పార్టీలో సభ్యత్వం తీసుకొని మోదీ గారి పథాలను సమర్థిస్తున్నారని" అన్నారు...మోదీ గారి స్ఫూర్తితో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతమవుతోందని, ప్రజల్లో దేశ అభివృద్ధి పట్ల ఉత్సాహం పెరుగుతోందని ఆమె అభిప్రాయపడ్డారు.పార్టీలో సబ్యత్వం చేసుకున్న వారికీ వారు ఈ సంధర్బంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

పార్టీ విధానాలు ప్రజల్లోకి చేర్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సంధర్బంగా పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో చిలువేరు కుమార్,శ్రీకాంత్,బబ్లు,జన్నంపల్లి కృష్ణారెడ్డి,రాపోలు రవిందర్ రావ్,మేకల రాజమల్లు,ఓరుగంటి శ్రీరాములు,బరిగల శ్రీనివాస్,బరిగెల రాజెంద్ర ప్రసాద్,బుక్యా రాంసింగ్,కలవేణి నర్సింగ్,మేకల కనకమ్మ,దోంతుల భూమయ్య,సిద్ద స్వామి,రవి,చింతక్రింది నాగరాజు మరియు పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిఖని చౌరస్తా వరకు ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు




జ్యోతి నగర్ అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ ఆదేశాల ప్రకారం మునిసిపల్ కార్యాలయం నుండి గోదావరి ఖని చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ పై ఉన్న ఆక్రమణలను రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు తొలగిస్తున్నారు. గురువారం ప్రారంభమైన ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగింది. శనివారం కూడా ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించే కార్యక్రమం కొనసాగుతుందని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## వేంసూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్...



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

వేంసూరు పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ

స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని

తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న దీపావళి పండుగ దృష్ట్యా నివాస ప్రాంతాలలో పెద్దమొత్తంలో టపాసులు అక్రమంగా నిల్వ లేకుండా చూడాలని ఎస్‌హెచ్ఓ, సెక్టార్ ఇంచార్జ్లను ఆదేశించారు. దీపావళి దుకాణాల కోసం అనుమతి ఖచ్చితంగా తీసుకోవాలని అన్నారు. 5%ల% అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన ,ఆరోగ్యవంత

మైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. స్టేషన్ స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు.పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరప్రసాద్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్లకు జీతాలు ఇవ్వాలి

**ఈనెల 22న స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ల సమస్యలపై దీక్ష.**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కలెక్టరేట్ /18 అక్టోబర్/ అక్షరం న్యూస్: పాల్వంచ మున్సిపాలిటీలో కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్లకు మున్సిపాలిటీ ద్వారా జీతాలు ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ స్వచ్ఛ భారత్ డ్రైవర్లు హెల్పర్ల తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం కలెక్టర్ జీతేష్.వి.పాటిల్ కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ల జీతాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని,అన్ని మున్సిపాలిటీలలో మున్సిపాలిటీ ద్వారా జీతాలు చెల్లిస్తూ పాల్వంచలో మాత్రం ఇంటింటికీ నెలకు రూ.50 వసూలు చేసుకొని డబ్బులు తీసుకోమనగా చాలా మంది ఇంటి యజమానులు డబ్బులు ఇవ్వక కొంతమంది ఇచ్చిన వారి కనీస అవసరాలకు సరిపోవడం లేదని,కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22వ తేదీన మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేయనున్నట్లు తెలిపారు.పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,కాకటి హుస్సేన్,రాయల పార్వతి,బత్తుల వెంకటేశ్వరమ్మ,దేవాళ్ళ రమణ,వేముల రమణ తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్ లో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /18 అక్టోబర్/ అక్షరం న్యూస్: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ గారి సూచనలతో బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్ లో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా గాంధీ నగర్ లోని ప్రతి ఇంటిని సోదా చేసి ప్రతి ఒక్కరి వివరాలను అడిగి నమోదు చేసుకోవడం జరిగింది.మొత్తం 210 ఇండ్లను సోదా చేయగా సరైన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనాలు,03 ఆటోలు మరియు ఒక కారును స్వాదీనం చేసుకోవడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందించి బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ వినయ్ కుమార్ బూర్గంపాడు ఎస్ఐ రాజేష్, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్,కొత్తగూడెం వన్ టౌన్ ఎస్ఐ విజయ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది 70 మంది పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం..

- **నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తామని ఉన్నతి విద్యా మండలి చైర్మన్ ప్రకటించడం తగదు..**
- **రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ..**
- **ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ**




ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం : జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని ఆయన అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తోత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది అయన అన్నారు. తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సాయి కార్యదర్శులు శివ నాయక్ వంశీ నాయకులు రాకేష్ ప్రతాప్ సునీల్ రోహిత్ నరేష్ గోపి సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్

సీఎం కప్ టార్చ్ ర్యాలీ కి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ అక్టోబర్18(అక్షరం న్యూస్ )

నాగర్ కర్నూల్ పట్టణం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ శుక్రవారం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణానికి చేరుకుంది, సీఎం కప్ టార్చ్ ర్యాలీ కి జిల్లా కలెక్టర్ ఘనంగా స్వాగతం పలికారు.



అనంతరం ఈ ర్యాలీ జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ వరకు కొనసాగింది ర్యాలీ, లో ఎస్పి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, సుమారు 600 మంది విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయాలన్న సంకల్పంతో గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామీణ యువతలో క్రీడాకారులను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమే కాకుండా,మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు.

జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల వారి ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు.

ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు..క్రీడల్లో రాణించాలని అన్నారు..సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమం, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సీతారాం, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు సీనియర్ క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, పలు రకాల క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మునగ సాగు తో ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 18 అక్టోబర్ /అక్షరం న్యూస్: జిల్లాలోని నర్సరీలు, మొరింగా ప్లాంటేషన్, అజోల్ల పెంపకం, కెనాల్ బండ్ ప్లాంటేషన్,చేపల పెంపకం,పుట్టగొడుగుల పెంపకం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ ది వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన లతో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీ వోలు, ఏపీవోలు, ఏపిఎంలు మరియు ఈసీఎస్ లతో ఐ డి ఓ సి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మన జిల్లాలో లోని రైతులు వరి, పత్తి మరియు మొక్కజొన్న పంటలు పండించడానికి ఆరుగాలం శ్రమించి సాగు చేస్తే ఎకరానికి 20000 నుండి 30000 వరకు మాత్రమే లభిస్తుందన్నారు. రైతుకుఅధిక లాభం పొందేలా మనం ఉపాధి హామీ పథకం ద్వారా చేయవచ్చని తెలిపారు. మునగ సాగు ఎందుకు చేయాలో రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఎండాకాలంలో పొలాలు ఖాళీగా ఉంటాయని ఇప్పుడు వచ్చిన పంట డబ్బులు నుంచి కేవలం 10000 రూపాయలు పెట్టుబడి ద్వారా అంటే 2000 రూపాయలు విత్తనాలు, 2000 రూపాయలు ప్లాస్టిక్ బ్యాగులకు ఇంకా మట్టి ఎరువులకు తదితర ఖర్చులకు ఈ పెట్టుబడే డబ్బులు కూడా రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మొక్క పెట్టుబడి కింద ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎండాకాలంలో రైతులు పొలంలో ఖాళీగా ఉంచకుండా మునగ సాగు చేయాలని, దాని ద్వారా అధిక ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మునగ సాగు లో మునగ ఆకు పొడికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, ప్రస్తుతం మార్కెట్లో మునగాకు పొడి ధర కేజీ వెయ్యి రూపాయలు గా ఉందని చెప్పారు.అదేవిధంగాఒకవేళ కాయలు పెద్దవిగా అయ్యి ఎండిపోయినప్పటికీ, ఆ గింజ ద్వారా వచ్చే నూనెకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉందని ప్రస్తుతం మార్కెట్లో లీటర్




మునగ నూనె ధర 3000 గా ఉందని, ఏ విధంగా చూసినప్పటికీ మునగ సాగు లాభదాయకమని అన్నారు. కేవలం 10000 రూపాయల పెట్టుబడితో 90 వేల నికర ఆదాయం, మళ్లీపెట్టుబడి 10000 ఉపాధి హామీ పథకం కిందతిరిగి వస్తుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

దీనిలో భాగంగా మొదటి విడతలో జిల్లాలో పదివేల ఎకరాలు మునగ సాగు జనవరిలో చేపట్టే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ నెలాఖరు కల్లా మొదటి విడత సాగులో కు రైతులకు సంబంధించిన వివరాలు, రైతు పేరు, చిరునామా, రైతుకు ఎన్ని ఎకరాలు ఉంది, మునగ సాగుకు అంగీకరించారు, నీటి లభ్యత, బోరు ఉందా లేదా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. తదుపరి రైతుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు వివరాలు ఒకవేళ రైతుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు లేనట్లయితే కార్డ్ ఇప్పించాలి అని తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పత్తి వరి ఆయిల్ ఫామ్ సాగు లో కేవలం మూడు శాతం మునగ సాగు చేసే లా చర్యలు చేపట్టాలని అదికాలను ఆదేశించారు. గుండాల ఇల్లందులో మొక్కజొన్న,పత్తి మొత్తం 32 వేల ఎకరాల్లో సాగు జరుగుతుంది అని దీనిలో 1400 ఎకరాల్లో మునగ సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులు మునగ సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. మునగ సాగు ఎలా చేయాలి, ఏం ఎరువులు వాడాలి దానిలో వచ్చే లాభాలు గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు అందజేస్తామని తెలిపారు.మునగ సాగు చేసే ప్రతి రైతు గట్టు పైన వెదురు మొక్కలు పెంపకం చేపట్టాలన్నారు.మూడు సంవత్సరాల కంటే తక్కువ ఉన్న ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర పంటగా మునగ సాగు తప్పనిసరి అని అన్నారు. జిల్లాలో ఇరిగేషన్ శాఖ పరిధిలో చాలా ఎకరాల ఖాళీ ప్రదేశాలు ఉన్నాయని, ఆ ప్రదేశాలను వెదురు మొక్కలతో నింపాలని ఆదేశించారు. జిల్లాలోని కాలువలకు ఇరువైపులా జామాయిల్,వెదురు,సుబాబులు మొక్కలు నాటాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో పుట్టగొడుగులపెంపకం, చేపల పెంపకం అధిక సంఖ్యలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అజోల్ల సాగు నీటి లభ్యత పై ఆధారపడి ఉంటుందని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, నీటి లభ్యత ఉంటే అజోల్ల సాగు చేపట్టాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డిఆర్డిఓ ఎన్ రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఇండస్ట్రీస్ మేనేజర్ పృథ్వి, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609